TIMES OF VARTHA (25-01-24)FG_times of varha main (13-2).qxd 1/25/2024 6:29 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం, 25 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 200 | పేజీలు 09 | వెల : 6/-


# ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు



- సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి
- బిఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టులపై కెటిఆర్ చురకలు

కరీంనగర్,జనవరి24 : ప్రజలను కించపరిచేలా మాట్లాడొద్దని బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలను తప్పుపట్టేలా పోస్టులు పెట్టవద్దన్నారు. ప్రజలు ఎప్పుడూ తప్పు చేయరని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '2001 ఏప్రిల్ 27 నాడు జలదృశ్యంలో పార్టీ పుట్టిన నాడు మొదటి సమావేశం జరిగింది. ఆ నాడు ఉద్యమానికి ఊపిరిలూదింది.. ఊపిరిపోసింది ఇదే కరీంనగర్ గడ్డ. ఎస్సారార్ కాలేజీలో ఆ నాడు 2లక్షల పైచీలుకు తెలంగాణ ప్రజలు కదిలివచ్చి.. తెలంగాణ ఉద్యమం సజీవంగా ఉంది.. తెలంగాణ నినాదం సజీవంగా.. తెలంగాణ రావాలన్న కోరిక బలంగా ఉందని దేశం మొత్తానికి చాటిచెప్పిన సందర్భం సింహగర్జన' అన్నారు. 2001లో ఉద్యమానికి ఊపిరిపోసినా.. 2006లో మళ్లీ పునర్జన్మనిచ్చినా ఇదే కరీంనగర్ గడ్డపై ఆ నాడు 2లక్షల ఓట్ల మెజారిటీతో కేసీఆర్‌ను ఉప ఎన్నికల్లో గెలిపించింది. మళ్లీ దేశానికి బలంగా తెలంగాణ కావాలని చెప్పింది కరీంనగర్ గడ్డ గొప్పతనమే. 2009లో ఆశలు లేవు.. అయిపోయింది టీఆర్ఎస్ పరిస్థితి.. 45 సీట్లలో పోటీ చేస్తే పది సీట్లే గెలిచింది..

మిగతా 9లో..



# సీఎం రేవంత్ రెడ్డితో బ్రిటిష్ హైకమిషనర్ భేటీ

**మూసీ అభివృద్ధిపై చర్చించిన సీఎం**



హైదరాబాద్,జనవరి24 : సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్‌తో భేటీ అయ్యారు. లండన్‌లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు సీఎం అలెక్స్ ఎల్లిస్‌తో తన ఆలోచనలను పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు చెప్పారు. అదే మోడల్‌లో హైదరాబాద్‌లో మూసీ నదిని పునరుజ్జీవింప జేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి, తదితర అంశాలను ఆయనతో చర్చించారు. నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుతూ, సహజ వనరులకు విఘాతం లేకుండా మూసీ నదిని అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. కాగా, రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, ఎకో టూరిజానికి తమ సహకారం ఉంటుందని ఎల్లిస్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, డిప్యూటీ హై కమిషనర్ గారేత్ వైన్ ఒవేన్, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య విజయంతో మోడీకి కేబినేట్ అభినందన

- జన్మజన్మలకు ఒక్కసారి మాత్రమే వచ్చే అవకాశం
- ఏకవాక్య తీర్మానంతో మంత్రివర్గం తీర్మానం
- అయోధ్యలో రద్దీ తగ్గేవరకు వెళ్లొద్దని మంత్రులకు మోడీ హితవు



న్యూఢిల్లీ,జనవరి24 :అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అభినందిస్తూ కేంద్ర క్యాబినెట్ బుధవారంనాడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. మోదీని ప్రశంసలతో ముంచెత్తింది. రామమందిర నిర్మాణం జన్మకొకసారి వచ్చే అవకాశం కాదని, జన్మజన్మలకు ఒకసారి వచ్చే అవకాశం అని పేర్కొంది. శతాబ్దాలుగా అయోధ్యలో రామాలయ నిర్మాణం జరగాలన్న ప్రజల ఆకాంక్షలను మోదీ నెరవేర్చారని ఆ తీర్మానం కొనియాడింది.క్యాబినెట్ సమావేశంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తన మంత్రివర్గ సహచరుల తరపున మోదీని అభినందిస్తూ తీర్మానాన్ని చదవి వినిపించారు. బుధవారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశం ఒక చారిత్రక సమావేశమని ఆయన పేర్కొన్నారు. దేశంలో క్యాబినెట్ సిస్టం మొదలైనప్పటి నుంచి ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో అయోధ్యలో విజయవంతంగా రామాలయ నిర్మాణం జరగడం, ప్రాణప్రతిష్ఠ

మిగతా 5లో..

# బీఆర్ఎస్‌కు భవిష్యత్‌కు ఉండదు

- బిఆర్ఎస్ అనే పార్టీప లేనప్పుడు వారి కారు సర్వీసింగ్ కోసం షెడ్డుకు పోయే ప్రసక్తే లేదు
- 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన కు..48 రోజుల కాంగ్రెస్ పాలన లో ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారు.
- ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నడిచిన కారుకు రిపేర్ చేసే షెడ్యూల్ లేనప్పుడు సర్వీసింగ్ ఎలా పోతుందని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అనే పార్టీ ఏ ఉండబోదని రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యంగ్యంగా జోష్యం చెప్పారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం లో ఆయన హాజీపూర్ భువనగిరి మాచన్ పల్లి గ్రామాలను కలిపే బ్రిడ్జి శంకుస్థాపన, మైలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం, పెద్ద కందుకూరు నుండి తాళ్లగూడెం బ్రిడ్జి పనులకు శంకుస్థాపన లైబ్రరీ ప్రారంభోత్సవం,17 కోట్ల రూపాయల నిధులతో ఆలేరు కొలనుపాక బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన మోదుకుంట గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రారంభోత్సవ పనులలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో పూజలు నిర్వహించి దేవుడి ఆశీర్వాదాలను పొందారు. మాట్లాడుతూ అంత ప్రజలకు సాగునీరు తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని ప్రకటించారు. బస్వాపురం రిజర్వాయర్ తోపాటు గంధమల్ల రిజర్వాయర్ ను పూర్తి చేయటం తమ ధ్యేయమని అన్నారు. ప్రభుత్వం విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ కల్పన చేయలేదని. అందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి జిల్లా కేంద్రంలో విద్య అభ్యసించిన వారిలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. తెలంగాణలో రెండవ తిరుపతిగా పేరు ప్రఖ్యాతిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పురం నిర్మాణంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో సంబంధిత వైటిడిఏ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించా నని మంత్రి తెలిపారు. దేవుడున్నది పేదల కోసమని కానీ అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా వారు నష్టపోతున్నారని ఆయన వాపో యారు. త్వరలో ఎండోమెంట్ మంత్రితో లక్ష్మీనరసిం హస్వామి ఆలయ పునర్ నిర్మాణం, ఆలయ నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చనున్నానని తెలిపారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం వంద కోట్లు మంజూరు చేస్తున్నానని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమాలలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హను మంతు కే జెండాగే, రాచకొండ భువనగిరి డిసిపి, వై టి డి ఏ అధికారులు, యాదగిరి గుట్ట మున్సిపల్ చైర్మన్, ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి వెంకటరెడ్డికి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు గజ మాలలతో, పూలమాలతో హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.

# బాబుకు బెయిల్‌పై సుప్రీంలో ప్రభుత్వం సవాల్

న్యూఢిల్లీ,జనవరి24 : ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్‌ను సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం సవాల్ చేసింది. ఐఆర్ఆర్ కేసులో ఈ నెల 10న చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీంలో సవాలు చేసింది. చంద్రబాబు బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ నెల 29న ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉంది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసులో అక్రమాలు జరిగాయని ఏపీలోని జగన్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ మేరకు గత ప్రభుత్వ హయాంలో స్కాం జరిగిందని సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబు పేరును కూడా చేర్చింది. అయితే అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు వేయాలని నిర్ణయించారే తప్ప రోడ్డు వేయలేదని, భూసేకరణ జరగలేదని, పైసా నిధులు కూడా ఇవ్వలేదని, అలాంటప్పుడు అధికార దుర్వినియోగం, అవినీతి ఎలా జరుగుతుందని టీడీపీ ప్రశ్నిస్తోంది. రోడ్డు నిర్మాణం జరిగితే దాని వల్ల ఎవరైనా లబ్ది పొందారేమోనని అనుకోవచ్చని, ఏదీ జరగకున్నా ఎవరికో లబ్ది జరిగిందని ఊహించి కేసులు పెడతారా? అని టీడీపీ ప్రశ్నిస్తోంది.

# 'రీజనల్'కు రాష్ట్ర నిధులు త్వరగా ఇవ్వండి

**ఆర్ఆర్ఆర్ కోసం రూ.2,585 కోట్లను ఎన్‌హెచ్‌ఏఐకి జమ చేయండి**

**సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని.. భూసేకరణకు సంబంధించి రాష్ట్ర వాటా నిధులు వెంటనే విడుదల చేయాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి కోరారు. వెంటనే భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ)కు రూ.2,585 కోట్లను జమ చేయాలని.. హైవే నిర్మాణం వేగంగా సాగేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీనితోపాటు తెలంగాణలో మరో 11 జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి 4,048 హెక్టార్ల భూమిని వెంటనే సేకరించి ఇవ్వాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి బుధవారం రెండు లేఖలు రాశారు.

**ప్రాజెక్టు ఆలస్యమైతే సమస్యలు**

కేంద్రం భారత్‌మాల పరియోజనలో భాగంగా రూ.26 వేల కోట్లకుపైగా అంచనా వ్యయంతో హైదరాబాద్ నగరం చుట్టూ 350 కిలోమీటర్లకుపైగా రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను నిర్మి స్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నిర్మాణ వ్యయా న్ని పూర్తిగా కేంద్రమే భరిస్తుండగా, భూసేకరణకు అయ్యే వ్యయాన్ని కేంద్రం, రాష్ట్రం చెరో సగం భరించేలా ఒప్పందం జరిగిందని గుర్తుచేశారు.

# మెహిదీపట్టణం స్కై వాక్‌కు రోణ భూములు

**రక్షణ శాఖ ఆమోదం**

హైదరాబాద్,జనవరి24 : తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఒక గుడ్ న్యూస్ చెప్పింది. మెహదీపట్నంలో స్కై వాక్ నిర్మాణానికి గాను భూకేటాయింపునకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మెహదీపట్నంలో రక్షణ శాఖకు చెందిన 3,380 చదరపు గజాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర అప్పగించనుంది. అయితే.. ఇక్కడే కేంద్రం ఒక కండీషన్ పెట్టింది. ఆ భూములు ఇచ్చినందుకు గాను రక్షణ శాఖకు రూ.15.15 కోట్ల మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి షరతు విధించింది.

మిగతా 9లో..

TIMES OF VARTHA (25-01-24)FG_times of varha main (13-2).qxd 1/25/2024 6:29 AM Page 2



## బాల్యవివాహాలు చేసుకున్న, ప్రోత్సహించిన చట్టరీత్యా చర్యలు తప్పవు



ఏ ఎస్ ఐ, పి.నర్సయ్య.

టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్.

మాక్లూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, బుధవారం జాతీయబాలికల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా మాక్లూర్ ఏ ఎస్ ఐ, పి.నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయనట్లాడుతూ, ఎవరైనా బాల్యవివాహాలు చేసుకున్న, ప్రోత్సహించిన చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయాని అన్నారు. అలాగే మాక్లూర్ ప్రధామిక ఆరోగ్యకేంద్రం ఎం పి హెచ్ ఏ,రాజ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ, బాల్యవివాహల వలన కలిగే అనర్థాలగురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో వీరితోపాటు రక్షకభటులు ఎం శ్రీనివాస్, ఆశవర్కర్లు ఆర్ శిరీష,మరియు జయశ్రీ, అలాగే క్ జి వి వి సి హెచ్ కవిత (ఐ సి)ఉపాధ్యాయబృందం, బాలికలు హాజరయ్యారు.

## ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ పాత్ర కీలకం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చడంలో డ్రైవర్ ల కీలకమైనదని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాలు చౌహన్ అన్నారు. బుధవారం డ్రైవర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ 1,2 డిపోల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ బాలు చౌహన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు డ్రైవర్ ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులకు వారధి లాంటి వారన్నారు. రోడ్లపై బస్సులు నడపడం కత్తి మీద సాము లాంటిదని, ఆర్టీసీ సంస్థలో అందరి ఉద్యోగాల కన్నా డ్రైవర్ ఉద్యోగం కష్ట సాధ్యమైందన్నారు. ఎండా వాన చలి ని సైతం లెక్క చేయకుండా విధినిర్వహణలో ముందుకు సాగుతూ డ్రైవర్లు తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తారన్నారు. మహాలక్ష్మి స్కీం నేపథ్యంలో నిత్యం 50 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేస్తున్న డ్రైవర్ సోదరులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్లు విజయ్, శ్రీనివాస్ లతో కలిసి విధినిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు లేకుండా బస్సు నడిపి ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికైన



హయత్ నగర్ వన్ డిపో శంకరయ్య, వి ఎంరెడ్డి, హయత్ నగర్ టు డిపో డ్రైవర్లు వెంకటరెడ్డి, మోహన్ రెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు విజయ కుమారి, రమాదేవి, శ్రీనివాస్, శ్యాం సుందర్, మైస నరేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయబృందం విద్యార్థులకు టై, బెల్ట్, మరియు షులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

డికంపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపధ్యాయ, ఉపధ్యాయులు, ఆ పాఠశాల విద్యార్థులకు షులు, టై, బెల్ట్ లు,అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య. అతిథిగా స్థానిక సర్పంచ్ సవిత భోజన్న హాజరై, వీటిని విద్యార్థి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భముగా ఉపాధ్యాయ బృందన్ని ఆమే అభినందించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ సవిత తో పాటు పాఠశాల ప్రఫానోపాధ్యాయులు, శ్రీనివాస్ (వాసు),ఎస్ ఎం సి ఛైర్మెన్ పోశెట్టి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, జగదీష్,నరసింహ్మా మూర్తి,సంజీవ్, గిరిరాజు, ఉపధ్యాయురాలు సావిత్రి, నాయకులు భోజన్న, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

టైమ్స్ అఫ్ వార్త తుప్రాన్ మెదక్



మెదక్ జిల్లా తుప్రాన్ మండలంలోని పట్టణ పరిధిలోని భ్రహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో మనోహరాబాద్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఇమ్రాన్ అనే యువకుడు వయస్సు 25 రైలు కింద పడి ఆత్మహత్య బుధవారం చేసుకున్నాడు. మంగళవారం ఇంటి నుండీ బయటకు వెళ్లిన ఇమ్రాన్ కనిపించకుండా పోయాడు. కుటుంబసభ్యులు వెతికిన ఆచూకీ దొరుకలేదు. బుధవారం ఉదయం ఆత్మహత్య చేసుకొని రైలు పట్టాల మీద ఉండటాన్ని గ్రామస్తులు గుర్తించారు. మృత్యునికి భార్య కుమారుడు వున్నారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికల రక్షణకై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుంది

మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా

టైమ్స్ అఫ్ వార్త మెదక్






జాతీయ బాలాల దినోత్సవం కలెక్టర్రేట్ కార్యాలయంలో నిర్వహించారు. మెదక్ కలెక్టర్ రాజర్శి షా మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం రక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రమేష్ అడిషనల్ ఎస్పీ మహేందర్, డీ ఆర్ ఓ పద్మ శ్రీ, డి డబ్ల్యు ఓ బ్రాహ్మజీ, జిల్లా అధికారులు విజయలక్ష్మి. జామ్లా నాయక్, రాధాకిషన్, రాజిరెడ్డి, శంకర్, హేమభార్గవి, బాలికలు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు

## బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రని వచ్చే విద్యాసంవత్సరం నుండి పాఠ్య పుస్తకాలలో చేర్చాలి

### అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగంఅధ్యక్షులు కర్కనాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్కనాగరాజు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కని ప్రజాభవన్ లో కలిసి 6వ తరగతి నుండి పాఠశాల విద్యార్థుల పాఠ్య పుస్తకాలలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రని వచ్చే విద్యాసంవత్సరం నుండి పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం 6వ తరగతి నుండి పాఠ్య పుస్తకాలలో చేర్చిన విదంగానే ఇక్కడ కూడా ప్రవేశ పెట్టాలని వారికీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అంబేద్కర్ ఏ విదంగా కష్టపడి చదివి ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారో బావి భారత పౌరులైన విద్యార్థుల కు తెలుసుకునే అవకాశం ఉంటుందని బట్టి విక్రమార్క కి వివరించాము. అనంతరం వారు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం నాయకులు శ్రీకాంత్, సదామహేష్, కర్కచిన్న సాయి, జక్కుల



అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో రెండు రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్





మెదక్ జిల్లాలో కలెక్టర్ రాజర్షి షా కొద్ది రోజుల క్రితం కలెక్టరేట్లో సర్వసభ్య సమావేశం నిర్వహించి రైస్ మిల్ యజమానులకు ప్రభుత్వం తెలిపిన సిఎంఆర్ టార్గెట్ చేయాలనీ, చేయనటువంటి రైస్ మిల్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. సివిల్ సప్లై డిఎం హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం హవేలి ఘనపూర్ శారద ట్రేడర్ రైస్ మిల్ కు 1765 టన్నుల ధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. అందుకుగాను 1183 టన్నుల సీఎంఆర్ ఇవ్వాల్సి ఉండగా కేవలం 230 టన్నులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ మేరకు ఇంకా 953 టన్నుల సిఎంఆర్ ఇవ్వకపోగా సదర్ రైస్ మిల్లును తనిఖీ చేయగా రూపాయలు 4.75 కోట్ల విలువైన 1422 టన్నుల ధాన్యం లేకపోవడంతో క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు వివరించారు. ఇదే మండల పరిధి బూరుగుపల్లి లోని భాగ్యలక్ష్మి ట్రేడర్స్ రైస్ మిల్లుకు 784 ధాన్యం సరపర చేయగా 526 టన్నుల సిఎంఆర్ ఇవ్వాల్సి ఉందన్నారు. కేవలం 114 టన్నుల సిఎంఆర్ మాత్రమే సరఫరా చేసి 411 టన్నుల సిఎంఆర్ ఇవ్వలేదన్నారు. రెండు కోట్ల విలువైన సీఎంఆర్ ఇవ్వనందున సదరు మిల్లు పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు, సివిల్ సప్లై డి ఏ హరికృష్ణ తెలిపారు. సంబంధిత మిల్లర్ నుంచి ఆర్ ఆర్ యాక్ట్ కింద రికవరీ చర్యలు తీసుకుంటామని డిఎం చెప్పారు.

## అక్రమొరం తరలింపులో ఎమ్మెల్లే కు సంబంధం లేదు

### నిధులు రాలేదని మెట్పల్లి సర్పంచ్ నేలపై కూర్చొని నిరసన.

### లేదంటే ఆత్మహత్యే శరణ్యం.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.






మాక్లూర్ మండల సర్వసభ్యసమావేశం ఎంపీపీ మాస్తప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎంపీటీసీలు పూర్తిస్థాయిలో హాజరు కాలేదు. ఈ సందర్భముగా ఆయాశాఖల అధికారులు హాజరై వారివారిశాఖల పనితీరు వివరించారు. ఎంపీపీ మాస్తా మాట్లాడుతూ, తాజా ఎమ్మెల్లే పైడి రాజేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్లే ఆశన్నాగారి జీవన్ రెడ్డి పై, మొరం తరలింపులో అక్రమార్కులతో సంబంధం యున్నదనటం నిరాధానమని, ఆయనకు ఎలాంటి సంబంధాలు లేవని అన్నారు. మొరం అక్రమంగా ఎవరైన తరలిస్తే,వారిపై కటిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు సూచించారు.అలాగే కొత్తపల్లి సర్పంచ్ సుబ్బారావు మాట్లాడుతూ, కొత్తపల్లి గ్రామంలో అర్హులైన వారికి అంత్యోదయ కార్డులు లేవని, వారికి అందించాలని కోరగా, హార్హులైనవారందరికి తప్పకుండా ఇప్పిస్తామని ఎంఆర్ఓ అన్నారు, అలాగే కొ అషన్ మెంబర్ మాట్లాడుతూ, నిజామాబాద్ నుండి నందిపేట్ వైపు రాకపోకలు సాగిస్తున్నా ఆర్ టి సి బస్సులు, మాక్లూర్ బస్ స్టాందులో అపాలని అధికారిలను కోరారు. సభానంతరం, మెట్టుపల్లి గ్రామ సర్పంచ్ చిన్నరెడ్డి తనగ్రామంలో చేసినటువంటి అభివృద్ధిపనులకు బిల్లులు రావట్లేదని ఎంపీపి మరియు అధికారులముందు నేలపై కూర్చొని నిరసన తెలిపారు. గత రెండేళ్లక్రితం 4 లక్షల 50 వేల రూపాయలు అప్పులు తెచ్చి, స్మశాన వాటిక నిర్మించానని,ఇంకా 50 వేలతో ఇతర అభివృద్ధి పనులు చేశానని, వాటికి పంచాతి రాజ్ ఏ ఈ శ్రీనివాస్, బిల్లులు ఇప్పటి వరకు సబ్మిట్ చేయటం లేదని, అప్పులకు వడ్డి కట్టలేక తన స్వంతపంటభూమిని అమ్మి కొంత మొత్తం చెల్లించాన ని ఇంకాఅప్పిచ్చినవారు అడుగుచున్నారని వెంటనే బిల్లులకు సంబంధించిన అధికారులు,నాయకులు మంజూరు చేయించాలని, లేనిచో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని సభలో అన్నారు. సర్వసభ్య సమావేశములో, సర్పంచుల కాల పరిమితి ఈ నెల 30తేదీ ముగియటముతో సర్పంచులకు ఎంపీపీ మాస్తప్రభాకర్,తహసీల్దార్ దార్ షబ్బీర్, ఎం డి ఓ శ్రీమతి క్రాంతి, శాలువాలు కప్పి పూలమాలతో, సన్మానించారు.

## పాఠశాల విద్యార్థినులకు రక్త పరీక్షల నిర్వహణ



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్ బి ఎస్ కె, ఎం హెచ్ టి తాడ్వాయి ఆసుపత్రికి చెందిన సిబ్బంది ఆధ్వర్యంలో ఎనిమిది, తొమ్మిది,పది తరగతుల విద్యార్థినిలకు ( హిమోగ్లోబిన్) రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్లు అందజేసి, మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్ గౌడ్, డాక్టర్ దివ్యభారతి, ఏఎన్ఎం నీరజ, ఫార్మసిస్ట్ స్వప్న, సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
25-01-2024



# నిజాంపేట విలేజ్‌లో ఘనంగా శివరాం మిత్ర మండలి

### పరిటాల యూత్ ఆధ్వర్యంలో పరిటాల రవి వర్ధంతి వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దివంగత పరిటాల రవి ఎప్పుడూ పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని పలువురు వక్తలు కొనియాడారు రవి 19వ వర్ధంతి సందర్భంగా వెంకట సాయి హౌమ్స్ గ్రౌండ్లో పరిటాల రవి వర్ధంతి శివరాం మిత్ర మండలి %ఽ% పరిటాల యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు, నిజాంపేట కు చెందిన తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పరిటాల రవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమకుమార్ మాట్లాడుతూ రాజకీయంగా రవిని ఎదుర్కోలేని వారు కుట్రలు చేసి ఆయన హత్యకు కారణం అయ్యారని ధ్వజమెత్తారు. రవి మరణించి 19 సంవత్సరాలు అయినా నేటికీ ఆయన పేద ప్రజల గుండెల్లో నిలిచి ఉండడానికి ఆయన చేసిన సేవా కార్యక్రమాలు కారణమన్నారు పరిటాల రవి ఎమ్మెల్యేగా మంత్రిగా చేసిన ప్రజా సేవలు, మంచి పనులు ఎప్పటికీ తెలుగు రాష్ట్ర ప్రజలకు గుర్తుంటాయన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెట్టి కుసుమ కుమార్ టి పి సి సి మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్,కొలన్ హనుమంతరావు , హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్,మాజీ కార్పొరేట్ భాను ప్రసాద్, కొలన్ లీడర్ నరసింహారెడ్డి,కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అన్నా సత్యనారాయణ , కోన సత్యం గౌడ్ , చిల్లీస్ శ్రీనివాస్,విద్యాసాగర్ రావు,రంగరాయ ప్రసాద్, మాజీ జెడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి, నిజాంపేట కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని శివరాం మిత్ర మండలి పరిటాల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానగా అన్నదాన




కార్యక్రమాన్ని నిర్వహించి శ్రద్ధాంజలి గడిచారు శివరాం మిత్రమండలి సభ్యులు గుంటుపల్లి వంశీకృష్ణ,నేలపాటి కరుణాకర్ రావు, చుండి అనంతయ్య చౌదరి,కోటపాటి రమేష్, చంద్ర వెంకటేశ్వరరావు, గంటాశరత్ అక్కినేని సుధాకర్,శశి,ఆంజనేయులు, సత్యా నాని,రావిపాటి శేషగిరి,కడియాల ఇందిరా మిగతా సభ్యులు అభిమానులు కూడా పాల్గొన్నారు...

# 18 సం. లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జనవరి 1, 2024 నాటికీ 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలని స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. అర్హులైన యువత ఏడాదిలో నాలుగు సార్లు ఓటరుగా నమోదు చేసుకొనుటకు భారత ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణ మహిళా సమాఖ్య సభ్యులకు, దేవునిపల్లి, లింగాపూర్, రాజంపేట, రామేశ్వరపల్లి తదితర పలు ప్రాంతాలలోని మహిళా గ్రూపు సభ్యులకు ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తూ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగం మనకు ఓటు హక్కు కల్పించిందని, ఓటరుగా నమోదు చేసుకున్న యువ ఓటర్లు రాబోయే పార్లమెంటు ఎన్నికలల్లో తమ ఓటు హక్కు వినియోగించుకొని తొలి అనుభూతి పొందాలని అన్నారు.ఈ కార్యక్రమాలలో టిఎంసి అధ్యక్షురాలు సంతోషి, సభ్యులు సునీత, వాణి అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

# మీరు బ్రతకండి...
# మీ తల్లిదండ్రులను బతికించండి.!

### కోహెడ ఎస్సై సి తిరుపతి...

టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి

మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్.. క్రింద కేసు నమోదు చేస్తామని. కోహెడ మండలం ఎస్ ఐ, సి తిరుపతి అన్నారు. బుధవారం సాయంత్రం, కోహెడ మండల కేంద్రం నుండి, శనిగరం రాజీవ్ రహదారి వద్దకు వెళ్లే దారి మార్గమధ్యంలో వాహనదారుల తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే. ప్రమాదాలకు గురవుతారని ఆయన అన్నారు. అలాగే ఆటో యాజమానులు తమ ఆటోలో పరిమితికి మించి కూలీలను ప్రయాణికులను తరలిస్తే కేసులను



నమోదు చేస్తామని అన్నారు. కొంతమంది కూలీలు పనులకు వెళ్లే కూలీలను 15 నుండి 20 మందికి పైగా తరలిస్తున్నారని ఒకవేళ ప్రమాదం జరిగితే వారి కుటుంబాలు వీధిన పడితే అని తెలియజేశారు.

# పంచాయతీ కార్యదర్శుల సభ్యత్వ నమోదు



టైమ్స్ ఆఫ్ వార్త- రాజంపేట

రాజంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ పంచాయతి కార్యదర్శుల ఫెడరేషన్ (టిపీఎస్ఎఫ్) పిలుపు మేరకు పంచాయతి కార్యదర్శుల సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండలంలోని ప్రతి పంచాయతి కార్యదర్శులు టిపిఎస్ఎఫ్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతి కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న టిపిఎస్ఎఫ్ అధ్వర్యంలో కొనసాగుతూ 4 సంవత్సరాల సర్వీస్ సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాలికలను రక్షిద్దాంచదివిద్దాం
# జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

### - కలెక్టరేట్ లో జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

బాలికలను రక్షిద్దాం.. చదివిద్దామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బుధవారం జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆడపిల్లలకు రక్షణ కల్పిద్దామని, వారి బంగారు భవితకు పునాది వేద్దామని తెలిపారు. ఆడపిల్లలను వారి తల్లిదండ్రులు ఇంటికి వెలుగుగా భావించాలని సూచించారు. ఆడపిల్లలను చదివించి, ఉన్నత ఉద్యోగాలు పొందే విధంగా చూడాలన్నారు. ఆడపిల్లల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల భావితరాలకు ప్రాణవాయువు లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ అధికారి బావయ్య, సిడిపివో శ్రీలత, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో సిసి కెమెరాలు ప్రారంభం




టైమ్స్ ఆఫ్ వార్త- రాజంపేట

ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలలో కామారెడ్డి ఫైర్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిమాపక దళం గురించి విద్యార్థులకు ప్రాక్టికల్స్ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ ఫైర్ స్టేషన్ సిఐ దొడ్ల మోహన్ రావు హాజరై విద్యార్థులకు అగ్ని మాపక దళం గురించి వివరిస్తూ విద్యార్థులు పాఠశాల దశ నుండి ఉన్నత చదువుల కోసం ఆలోచన చేయాలని, ప్రతి ఒక్కరు సేవాదృక్పథంతో ముందుకు రావాలని, ప్రభుత్వ పాఠశాలను మంచి స్థాయికి తీసుకురావాలని పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల సిబ్బందిని, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అంకం శ్యాంరావును అభినందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా వారు ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలకు సీసీ కెమెరాలు అందించి, సీసీ కెమెరాలను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు గంగమోహన్, సికింద్రాబాద్ ఫైర్ స్టేషన్ సిఐ దొడ్లే మోహన్ రావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అంకం శ్యామ్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కామారెడ్డి ఫైర్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన మాచారెడ్డి విద్యార్థిని



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని మాచారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అశ్వితజాతీయ స్థాయి లో జరిగే ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు తెలిపారు. జనవరి నెలలో జాంండ్ రాష్ట్రంలో 28 తేది నుండి ఫిబ్రవరి 3 తేదీ వరకు జరిగే ఖో ఖో పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తుందని వ్యాయమ ఉపాధ్యాయులు అశోక్ తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో అశ్విత ఎంపిక అవడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఖో ఖో పోటీల్లో ఎంపికైన అశ్వితకు ఎంపీటీసీ వినోద ప్రభాకర్, సర్పంచ్ లలిత నారాయణ, సత్యనారాయణ ఆర్థిక సహాయం అందించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, ఎస్ఎంసి చైర్మన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మహాత్మ జ్యోతి బాపూలే బాలికల పాఠశాలలో అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త -కామారెడ్డి ప్రతినిధి

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహాత్మా జ్యోతి బాపూలే బాలికల పాఠశాల జంగంపల్లిలో సాధన సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంటి హ్యూమన్ ట్రాఫికింగ్ రాజేందర్ మాట్లాడుతూ ట్రాఫికింగ్ జరుగుతున్నట్టు ఎప్పుడు ఎక్కడ ఎవరినైనా చూసిన అనుమానం వచ్చిన వెంటనే ఏ హెచ్ టి యు వారిని లేదా 100 ను సంప్రదించాలన్నారు. పిల్లలు లక్ష్యాన్ని పెట్టుకొని చదువుకున్నట్లైతే భవిష్యత్తులో మంచి స్థాయికి వెళ్లగలరని చెప్పారు. అలాగే సాధన సంస్థ కోఆర్డినేటర్ కొప్పుల రవి మాట్లాడతూ కైలాష్ సత్యర్థి చైల్డ్రెన్స్ ఫౌండేషన్ సహాయంతో చేపడుతున్నా ఆక్సిస్ టు జస్టిస్ ఫర్ అల్ ప్రోగ్రాంలో భాగంగా సాధన పిల్లలపై లైంగిక వేధింపులు, పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, పిల్లల వెట్టిచాకిరి, తప్పి పోయిన పిల్లలు, ఇంటి నుండి పరిపోయిన పిల్లల కనపడినట్లైతే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 తో పాటు, బాచ్పన్ బచావో ఆందోలన్ హెల్ప్ లైన్ 18001027222 నెంబర్ ను గాని, సాధన సంస్థ ప్రతినిధులను సంప్రదించాలని చెప్పారు. అలాగే ప్రిన్సిపల్ మణిదీప్తి మాట్లాడుతూ పిల్లలు ప్రతి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని లక్షాన్ని సాధించే విధంగా చదువు కోవాలని పిల్లలకి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతి బాపూలే బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మణిదీప్తి, అంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కానిస్టేబుల్ రాజేందర్, సాధన సంస్థ కోఆర్డినేటర్ కొప్పుల రవి, ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికలకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందించాలి



### ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో జాతీయ బాలికల దినోత్సవం, బేటి బచావో బేటీ పడావో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని రాకాసిపేట్ లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలకు పౌష్టికాహారం, రక్తహీనత పై అవగాహన కల్పించారు. బాలికల హక్కుల గురించి వివరించారు. చిన్నారులు ప్రతిరోజు పౌష్టిక విలువలతో కూడిన ఆకుకూరలు, తాజా పండ్లు,రాగి,జావా లాంటివి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పౌష్టిక లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చిన్నారులు పౌష్టిక ఆహార లోపం బారిన పడకుండా చూడాలని అంగన్వాడీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రత్న సరోజ, అర్చన,లక్ష్మీ, విక్టోరియా రాణి, అనీష్ ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# బొప్పారం ప్రాథమిక పాఠశాలను

### జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె రవికుమార్.




టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె రవికుమార్ చింతకాని మండలం బొప్పారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.సందర్శనలో భాగంగా తొలిమెట్టు రికార్డులు, రిజిస్టర్లను మరియు తెలుగు, ఆంగ్లము, గణితములందు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల యొక్క అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసుకుంటూ తధానుగుణంగా విద్యార్థుల స్థాయికి అనుకూలంగా బోధన చేస్తే ఆ విద్యార్థి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలెగ్జాండర్ మరియు ఉపాధ్యాయులు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి 6 గ్యారంటీలను తప్పక నెరవేరుస్తాం

**ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఐఎన్టీయూసీ ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను తప్పకుండా నెరవేరుస్తామని ఐఎన్టీయూ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఏరియాలోని కేకే ఓసిపిలో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఏరియా నాయకులు, ఓసిపి కార్మికులు పూలమాలతో ఘనస్వాగతం పలుకుతూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఓసిపి ప్రాంగణంలో ఆయన ఐఎన్టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐఎన్టీయూసీ నిరంతరం కార్మికుల పక్షాన ఉండి, పోరాటం చేస్తుందని, ఏరియాలో కేకే 6గని, శ్రావణ్ పల్లి ఓసిపిల ప్రారంభానికి కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా ఓసిపిలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి సైతం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఓసిపి సిఐటియు ఫిట్ కార్యదర్శి మేడి రాయమల్లు సిఐటియు కు రాజీనామా చేసి, జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి లో చేరారు. అనంతరం యూనియన్ ఓసిపి ఫిట్ కార్యదర్శిగా ఈపి ఆపరేటర్ నూనె సాంబయ్య నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేసి, ఓసిపి యాజమాన్యానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ, తనను ఓసిపి ఫిట్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఓసిపి కార్మికులకు, యూనియన్ నాయకులు జనక్ ప్రసాద్, కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, ఏరియా, కేంద్ర కమిటీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటి ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, రామకృష్ణాపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు తేజావత్ రాంబాబు, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిట్టా సూర్యనారాయణ,నాయకులు పుల్లూరి లక్ష్మణ్, దారా బిక్షపతి,శంకర్ రావు,సంఘ బుచ్చయ్య, ఈదునూరి బాపు, సదానందం, రమేష్, సుదర్శన్, రవీందర్, కారుకూరి తిరుపతి, శంకర్, వై సత్యనారాయణ, మల్లికార్జున్, శ్రీనివాస్, భానేష్ మహిపాల్, సంపత్, శ్రీనివాస్, శంకర్, మహిళా కార్మికులు ప్రమీల, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.



# మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్**



తుంగతుర్తి: జనవరి 24: టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలంలోని బుధవారం నాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంకు ముఖ్య అతిథులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ హాజరయ్యారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా దళితులకు దళిత బంధు విషయంలో ఎవరికి అన్యాయం జరిగిన ఉపేక్షించేది లేదన్నారు. దానికి బాధ్యులు ఎవరు తెలుసుకొని వారి డబ్బును వారికి తిరిగి ఇవ్వాలిని దళితులకు న్యాయం జరిగేలా చూడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ,పిఏసిస్ సి చైర్మన్, ఎంఆర్ఓ, ఎంపీడీవో, సర్పంచులు, ఎంపిటిసిలు అధికారులు పాల్గొన్నారు.

# క్యాట్ పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులు జాతీయస్థాయి క్యాట్ పోటీ పరీక్షలలో ప్రభంజనాన్ని సృష్టించారని ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ అన్నారు. బుధవారం క్యాట్ పోటీ పరీక్షలలో ప్రభంజనాన్ని సృష్టించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మురళీమోహన్ మాట్లాడుతూ ఆరుగురు విద్యార్థులు క్యాష్ ప్రైస్, గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ తీసుకోవడం జరిగిందన్నారు. 118 మందికి గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ రావడం జరిగిందన్నారు. 7వ తరగతి విద్యార్థులు సమ్మెట ఉజ్వలసింహ, కొండపనేని నిహాంత్ , బానోతు లోక్షిత్, అలాగే 9వ తరగతి విద్యార్థులు ఆమెడ వినీల, బానోతు యశస్విని, 6వ తరగతి నుండి జంగం ఆరాధ్య క్యాష్ ప్రైస్, గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ గెలుచుకోవడం జరిగిందన్నారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఇటు పోటి పరీక్షలలోనూ, ఆటా పాటలలోను విజయాలు సాధించడం సునాయాసంగా జరుగుతుందన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల కరికులం ఇన్ని విజయాలకు కారణమని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, వైస్ ప్రిన్సిపాల్ నివేదిత, డీన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**- తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

రాష్ట్రంలో గత 22 సంవత్సరాలుగా 2,200 మంది, టీఎస్ ఎన్పీడీసీఎల్ 750 మందిగా పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య అధికారులను కోరారు. విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశానికి మంగళవారం ఖమ్మం వచ్చిన టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డిని యూనియన్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేసి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్తికేయ మిశ్రా సిఎండిగా పనిచేసిన రోజుల్లో మీటర్ రీడింగ్ కార్మికులకు యాజమాన్యం ద్వారా పిఎఫ్, ఈఎస్ఐ కల్పించారని, మరలా పిఎఫ్, ఈఎస్ఐ విధానాలను అమలుచేసి ఆదుకోవాలని కోరారు. నెలలో 15 రోజులు మాత్రమే పనిదినాలు కల్పిస్తున్నారని, యాజమాన్యం నెల రోజులు పనిదినాలు కల్పించాలని కోరారు. ఫీసురేటు విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. కార్మికులలో ఐటిఐ పూర్తి చేసిన వారికి సబ్ స్టేషన్లలో ఆపరేటర్ పోస్టులు కల్పించాలని, జూనియర్ లైన్మెన్ నోటిఫికేషన్లలో 20శాతం వెయిటేజ్ ఇవ్వాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెలిసేటి రాజా, కందుల మల్లేశ్వరరావు, చావా అనిల్, సిహెచ్ నాగేశ్వరావు, జి రాజశేఖర్, టి సుధాకర్, లింగేశ్వర్, రమణ, నరేష్, రాజేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు చేపట్టిన పర్వతగిరి పోలీసులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో ఎస్సై వీరభద్రరావు అధ్వర్యంలో బుదవారం పర్వతగిరి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు, వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరభద్రరావు మాట్లాడుతూ...వాహనదారులు లైసెన్స్ లేకుండా, సరియైన వాహన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారిపై జరిమానాలు విధించి, ప్రతి ఒక్కరూ బయటకు వచ్చినప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, తల్లితండ్రులు మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ నరేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ బీడీ కంపెనీ ముందు బీడీ కార్మికుల ధర్నా




టైమ్స్ ఆఫ్ వార్త- కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజరాజేంద్ర చౌరస్తా వద్దగల శివాజీ బీడీ కంపెనీ ముందు 400 మంది బీడీ కార్మికులతోధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న మాట్లాడుతూగత కొన్ని నెలలుగా శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం నాసిరకం తునికాకు, తంబాకు కార్మికులకు ఇస్తూ, నెలకు కేవలం 09 రోజులు మాత్రమే పని కల్పిస్తుందని ఆరోపించారు. అవసరం మేరకు నాణ్యమైనతునికాకు, తంబాకు అందివ్వాలని పని దినాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆందోళనకు దిగివచ్చిన కంపెనీ మేనేజర్ వచ్చే నెలనుండి పనిదినాలు పెంచుతామని, మంచి తునికాకు, తంబాకు ఇస్తామని, వేజ్ స్లిప్పులు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తెన్న, ఎం.సుధాకర్,యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డి.కిషన్ యూనియన్ జిల్లా బిబిపేట్ మండల్ నుంచి తరలి వెళ్లిన నాయకులు డి.సాయరెడ్డి, బి.మురళి, నాయకులు లలిత, చిన్నమల్లవ్వ, భారతి, జమున, బుచ్చమ్మ, వినోద, రాణి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి నివాసానికి దీపాదాస్ మున్షీ



టైమ్స్ అఫ్ వార్త -హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి బుధవారం ఉదయం వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి ఆహ్వానం మేరకు మున్షీ వారి నివాసానికి వెళ్లారు. ఇంటికి వచ్చిన దీపాదాస్ మున్షీని అతిథి మర్యాదలతో పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య రాబోవు పార్లమెంట్ ఎన్నికలు తదితర రాజకీయ అంశాలపై ప్రస్తావన జరిగినట్లు తెలుస్తోంది.

# మహమ్మద్ షబ్బీర్ ఆలీ ని సన్మానించిన ఆర్ పి ఐ అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త -కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి ఆర్పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి ఆరిఫ్ బాబా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనారిటీ శాఖ లకు ప్రభుత్వ సలహా దారులుగా నియమితులు అయినా మహమ్మద్ షబ్బీర్ ఆలీని బుధవారం ఆయన స్వగృహంలో కలిసి బొకే అందించి సన్మానం చేసారు.

# మీ సేవా యజమానులతో సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట తహసీల్దార్ అనిల్ కుమార్ మంగళవారం ఉదయం 11:00 గంటలకు మీసేవ సెంటర్ ఆపరేటర్ ల తో సమావేశం నిర్వహించారు. వారికి కులం సర్టిఫికేట్, ఆదాయ సర్టిఫికెట్, ఇతర సర్టిఫికేట్ లు, కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పైన తగు సూచనలు జారీ చేసినారు. ప్రజల దగ్గర ప్రభుత్వం యొక్క అనుమతి ప్రకారం రుసుములు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి టి సంతోషి, వివిధ మీ సేవ యజమానులు సునీల్, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ అధ్యక్షుడిగా మార్త కుమారస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి,:-

భారతీయ జనతా పార్టీ (బిజెపి) పట్టణ అధ్యక్షునిగా మార్త కుమారస్వామి ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ శ్రేణులు కుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ,పార్టీ కోసం నిబద్ధత పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని, గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న కుమార స్వామిని పట్టణాధ్యక్షుడిగా నియమించడం సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ,తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘు నాథ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముళ్ళ పోశం,జిల్లా ప్రధాన కార్యదర్శి రజినీస్ జైన్, పెద్ద పల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేష్ గౌడ్,చెన్నూరు అభ్యర్థి దుర్గం అశోక్, చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, మల్యాల రాయ మల్లు,మేకల రమేష్, రాంటెంకి దుర్గరాజ్,పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో బిజెపి పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ,పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తానని తెలిపారు.రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని,పార్టీ కార్యకర్తలందరిని కలుపుకొని,పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్కల రమేష్, ఆరుముళ్ళ పోశం,డివి దీక్షితులు,మేకల రమేష్,నాగుల రాజన్న,పార్టీ మండల అధ్యక్షుడు సుంకరి రాజేందర్,రాంటెంకి దుర్గరాజు కర్రావుల వినయ్,దాసరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ఎమ్మెల్యే వివేక్ కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త,- మందమర్రి



హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఓయూ జేఏసీ, తెలంగాణ జేఏసీ విద్యార్థి ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఉద్యమ నాయకుడు, మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించి, కరవాలం, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలుపుతూ జ్ఞాపిక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసి, టీఎస్ జేఏసి నాయకులు తలమల్ల శ్వేత, సురేష్ యాదవ్, శ్రీనివాస్, కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల, ఓయూ కళాశాల ప్రిన్సిపల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రేమయ్య తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
25-01-2024


# పార్టీ బలోపేతం కోసమే జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు

**చిట్ట చివరి పన్నా ప్రముఖ్ వరకు విలువ ఇవ్వడమే లక్ష్యం**

**పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పోరాటం చేస్తా**

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎవరికీ కొమ్ముకాయకుండా అందరి పట్ల ఒకే విధంగా వ్యవహరిస్తూ భారతీయ జనతా పార్టీనీ మరింత బలోపేతం చేయడానికే జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించారని నూతనంగా నియమించబడిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్ అన్నారు. ఇటీవల అధిష్టానం ఆయనకు జిల్లా పార్టీ నాయకత్వ పగ్గాలను అప్పగించి గురువారం అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థి నాయకునిగా ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజల కోసం పోరాడానని ఆయన గుర్తు చేశారు. సుమారు మూడు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉన్న తనకు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా రూరల్ నియోజకవర్గంలో సుమారు 50 వేలకు పైగా ఓట్లు సాధించిన సందర్భాన్ని గుర్తుచేస్తూ యావత్ రూరల్ నియోజకవర్గం ఓటర్ ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అయితే తన రాజకీయ గురువు ఆయన అప్పటి తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి మండవ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోనే రాజకీయాల్లో అరంగేట్రం చేశానని సంతోషాన్ని వ్యక్తం చేశారు. నాటి నుంచి నేటి వరకు రాజకీయ నాయకునిగా ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేశానన్నారు. ఇదిలా ఉండగా తనపై ఉన్న నమ్మకంతో జిల్లా పార్టీ పగ్గాలను తన చేతికి అప్పగించిన రాష్ట్ర నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన వంతు బాధ్యతగా విలువలతో కూడిన నాయకత్వంతో ముందుకెళ్తామన్నారు. అందుకు ప్రతి కార్యకర్త, నాయకులు ప్రజలు సహకరించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమిత్ షా, రాష్ట్రపతి ద్రౌపతి మురుము, ఎంపీ ధర్మపురి అరవింద్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వీరందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇకపోతే తనకు ఇచ్చిన జిల్లా బాధ్యతలను పూర్తి స్థాయిలో నిలబెట్టు కుంటానన్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం 11 గంటల నుంచి సుమారు మూడు గంటల పాటు అధికారికంగా బాధ్యతలు స్వీకరణలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పార్టీ ప్రముఖ నాయకులు హాజరవుతున్నారన్నారు. రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి కార్యకర్తలను చురుకైన పాత్ర పోషించే విధంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీపీ గద్దె భూమన్న, ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, మాజీ జడ్పిటిసి గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, రైతు నాయకుడు తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రతాప్, ఆనంద్, శ్రీనివాస్ గౌడ్, అంబదాస్, లోలం గంగారెడ్డి, నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాలగా ఉన్నతీకరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాల ఉన్నతీకరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు.) నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు ఎస్.కె. అషూర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఇంజనీరింగ్ చదవడానికి ఆసక్తిగా ఉన్న ఆర్థిక ఇబ్బందుల ద్వారా చదవలేకపోతున్నారన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజల, విద్యార్థుల ఆకాంక్ష మేరకు ఇంజనీరింగ్ కాలేజీగా పాలిటెక్నిక్ కాలేజ్ ని అప్గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందనీ, తద్వారా గత ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. కానీ నిజామబద్ జిల్లాలో ఉన్న గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అప్గ్రేడ్ కాలేదని తెలిపారు. చాలా మంది విద్యార్థులు ఇంజనీరింగ్ ఉన్నత చదువులకు దూరమయ్యారని, ముఖ్యంగా విద్యార్థినీలు చదవాలని ఆసక్తిగా ఉన్నా దూరప్రాంతాలకు వెళ్లలేకపోతున్నారన్నారు. రూరల్ ప్రాంత విద్యార్థులు ఇంజనీరింగ్ చదవాలని ఆసక్తి ఉన్న వాళ్ళ ఆర్థిక భారంతో చదవలేక పోతున్నారన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని నిజామాబాద్ నగరంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని కోరారు. ఆ దిశగా నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు చొరవ తీసుకోవాల్సిందిగా కోరారు.

# సింగరేణి ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియా నుండి 12 మంది ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నుకోబడ్డ ఉద్యోగుల దంపతులను జనవరి 26న ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 12మంది ఉత్తమ కార్మికుల దంపతులను ఏరియా జిఎం ఏ మనోహర్ ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఉత్తమ సింగరేణియుడిగా ఏరియా నుండి ఎంపికైన కేకే 5గని జనరల్ మజ్దూర్ కుమ్మరి జెస్సిరాజ్, ఏరియా నుండి ఉత్తమ అధికారి గా ఎంపికైన ఈ ఎండ్ ఎం ఏజిఎం జె నాగరాజు లను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సంస్థ సిఎండి ఎన్ బలరాం నాయక్ చేతుల మీదుగా సన్మానం,బహుమతి ప్రదానోత్సవం ఉంటుందన్నారు.

కాగా ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిలో ఆర్కేపి ఓసిపి నుండి హెడ్ ఓవర్ మెన్ వైనాల సురేష్, జనరల్ మజ్దూర్ గుడిమల్ల ధర్మేందర్, కేకే ఓసిపి నుండి ఈపి ఆపరేటర్ మైలాల విజయ్ కుమార్,జనరల్ మజ్దూర్ సల్లం మహేష్,కేకే 5 గని నుండి కోల్ కట్టర్ ఎంబడి అంజయ్య, ఎస్డిఎల్ ఆపరేటర్ వెంగళ రాజన్న, కాసిపేట 1గని నుండి కోల్ కట్టర్ ఎనగందుల వెంకటరాజం, ఎలక్ట్రీషయన్ పల్లె అంజిరెడ్డి, కాసిపేట 2 గని నుండి కోల్ కట్టర్ కల్వచర్ల శ్రీనివాస్, హెల్పర్ కనకం రమేష్,శాంతిఖని గని నుండి ఫిట్టర్ ఆవుల మహేష్, హెడ్ ఓవర్ మెన్ మహమ్మద్ అమీర్ ఖాన్ లు కలరు.

# మెహిదీపట్టణం స్కై వాక్‌కు రోణ భూములు

అలాగే.. కొంత స్థలానికి పదేళ్లు లైసెన్స్ రుసుం చెల్లించాలని పేర్కొంది. నాలుగు వారాల్లోనే ఈ భూముల్ని అప్పగించేలా కేంద్ర రక్షణ శాఖ అంగీకారం తెలిపింది. ఇదిలావుండగా.. మెహదీపట్నంలో రోడ్డు దాటేందుకు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండటంతో, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రాంతంలో స్కైవాక్ నిర్మించాలని నిర్ణయించింది. ఐదేళ్ల క్రితం హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఈ స్కైవాక్‌ని ప్రతిపాదించగా.. మూడేళ్ల క్రితం రూ.34.28 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించారు.

# గణతంత్ర వేడుకలకు అన్ని వసతులు కల్పించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించు జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు హాజరయ్యే సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, వివిధ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను కల్పించాలని ఏరియా జిఎం ఏ మనోహర్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. జనవరి 26 నిర్వహించే కార్యక్రమాలు జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం తదితర కార్యక్రమాలకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా, అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఎండి ఆసిఫ్, సివిల్ డివైఎస్ఇ ఎం జయప్రకాష్, డివై మేనేజర్ ఫారెస్ట్రీ ఆర్ వెంకట రమణారెడ్డి, ఈ అండ్ ఎం ఎస్ఇ ఎం నాగరాజు నాయక్, సివిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పై నగరంలో పర్యటించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరంలోని 7వ డివిజన్ రోటరీనగర్ సాయి ప్రియా నగర్ చంద్ర నగర్ వివిధ కాలనిలో ప్రజాసమస్యల పై మున్సిపల్ కమిషనర్ మకరంద్, ఉన్నత అధికారులతో పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక నానవస్థలు పడుతున్నమని, వర్షాకాలం వస్తే ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దుల పరిస్థితి వర్ణతీతం అని, రోడ్స్ కూడా సరిగా లెవ్వు అని గతంలో ఎన్నోసార్లు మాజీ ఎమ్మెల్యే, మేయర్, మున్సిపల్ కు చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. వెంటనే స్పందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ డివిజన్లో ప్రదానంగా రోడ్లు, డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని,



వాటిని త్వరలోనే పూర్తి చేసే విదంగా చూస్తానని హామీ ఇస్తూ గత ప్రభుత్వం, ఎమ్మెల్యే వైఫల్యం వల్ల రోడ్స్, డ్రైనేజ్ లు పూర్తి కాలేదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అని కోట్ల రూపాయలు వచ్చిన ప్రజల కష్టలు తిరలేదని డివిజన్ కి కోటి రూపాయల నిధులు శంకుస్థాపనకే పరిమితం అయినవి కానీ పనులు జరగలేదని అందుకే కమిషనర్, ఉన్నత అధికారులతో సమావేశామై వాటి శాశ్వత పరిష్కారం కోసమే ఈ రోజు డివిజన్లో పర్యటించడం జరిగిందని, త్వరలోనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుక్క మధు, బట్టికిరి ఆనంద్, మఠం పవన్, గిరిబాబు, చిన్నకరి నరేష్, నందకిశోర్, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో పైతాన్ ప్రోగ్రామింగ్‌పై ముగిసిన 5 రోజుల శిక్షణ



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో పైతాన్ ప్రోగ్రామింగ్ పై గత 5 రోజులుగా టాస్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. శిక్షణను 6 విభాగాలుగా అందించారు. దీనిలో బేసిక్ నుండి అడ్వాన్స్ టాపిక్ పై, ప్యాకేజెస్, డిక్షనరీస్, ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్ వంటి టాపిక్స్పై శిక్షణను ఇచ్చారు. వీటితో పాటు ఇన్హెరిటెన్స్, ట్రీస్, ఫైల్స్ వంటి డిమాండ్ ఉన్న అంశాలను చేర్చి విద్యార్థులకు కంప్యూటర్ లో అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి టాస్క్ టెక్నికల్ ట్రైనర్ మహ్మమద్ జాఫర్ పాషా హాజరై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ సమాజంలో చోటుచేసుకుంటున్న నూతన సాంకేతికతను తమ విద్యార్థులు అందిపుచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. అదే విధంగా బహుళజాతి కంపెనీలలో పైతాన్కు ఉన్న డిమాండును అందుకునేలా విద్యార్థులను సిద్ధంచేసేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అబిప్రాయ పడ్డారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మంచి డిమాండు ఉన్న పైతాన్ శిక్షణ విద్యార్థులకు ఎంతోగానో ఉపయోగపడిందని, దీనిని భవిష్యత్తులో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం యాజమాన్యం, అధ్యాపకబృంధం నిరంతరాయంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అదిరోహించేందుకు మరియు అత్యధిక ఉద్యోగ అవకాశాలు పెంచుకోవడానికి పలు రకాల శిక్షణలు నిర్వహిస్తునట్లు తెలిపారు. వీటిని విద్యార్థులు వినియోగించుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలి

**పాలేరు పాతకాలువ ఆయకట్టు ను, సాగర్ ఆయకట్టు క్రింద వేసిన పంటలను కాపాడాలి.**

**- భారీ నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసిన సిపిఎం బృందం**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని భారీ నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి లు మాట్లాడుతూ ఇప్పటికే రైతాంగం చెరువులలో ఉన్న నీళ్ళను ఆధారం చేసుకొని సాగునీరు విడుదల అవుతుందని ఆశించి రైతులు నాట్లు వేసుకున్నట్లు వివరించారు. ఈ కాలంలో చెరువులలో ఉన్న నీళ్ళు అయిపోవడం, భూగర్భ జలాలు తగ్గి బోరుబావులు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. వర్షాలు లేకపోవడం వల్ల వాగులు, చెరువులు కూడా ఎండిపోయాయి. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో పంట పొలాలు పొట్ట దశకు చేరుకున్నాయాన్నారు. ఇప్పుడు నీరు అందకపోవడం వల్ల పైర్లు ఎండిపోతున్నాయని వివరించారు. పది రోజుల పాటు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలను పెంపొందించాలని కోరారు. అవసరమైతే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి అల్మట్టి ప్రాజెక్టు నుండి నీటిని తెప్పించుకొని పంటలను కాపాడాలని కోరినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా లోని పాలేరు చెరువుకు సాగర్ నీళ్లు వదిలి, పాలేరు పాతకాలువ ఆయకట్టు ను, సాగర్ ఆయకట్టు క్రింద వేసిన పంటలను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్, రాష్ట్ర నాయకులు శోభన్ నాయక్, జిల్లా నాయకులు ఎస్.నవీన్ రెడ్డి, రాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటు టికెట్ చెవిటి వెంకన్న యాదవ్‌కి ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



భువనగిరి పార్లమెంట్ టికెట్ బిసి బిడ్డ యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి చెవిటి వెంకన్న యాదవ్ కి ఇవ్వాలని గానుగుబండ గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతుబిడ్డ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ కోసం కష్టపడి ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిరంతరం ప్రజా సమస్యల కొరకై ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్ కి భువనగిరి పార్లమెంట్ ఎంపీ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము.

# కోర్టు సిబ్బందికి క్రీడా పోటీలు

**ప్రారంభించిన జిల్లా జడ్జి సునీత కుంచాల**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కోర్టులో పనిచేస్తున్న కోర్టు సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో భాగంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతినిత్యం ఇలాంటి క్రీడలు సాధన చేయడం వల్ల ఆ ఒత్తిడిని జయించేందుకు సాధ్యమవుతుందన్నారు. ఇందులో భాగంగా తాను సైతం షటిల్ బ్యాడ్మింటన్ ఆడుతూ అందరిని ఉత్తేజపరిచి ప్రోత్సహించారు. ఈ పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
25-01-2024


# పిల్లలలో నులి పురుగులను నివారించేందుకు చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి




పిల్లలలో నులి పురుగులను నివారించేందుకు ఫిబ్రవరి 12 న 14 వ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ నులి పురుగులు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలేకపోవడం, కడుపునొప్పి వంటి వాటితో బాధపడతారని అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో పేద పిల్లలు చెప్పులు లేకుండా నడవడం వల్ల వచ్చే అవకాశముందని అన్నారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు 2,52,538 పిల్లలున్నారని గుర్తించడం జరిగిందని వారికి నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 12 న ఆల్బెండజోల్ మాత్రలు వేయించనున్నామని అన్నారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర, రెండు నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్రను నలిపి ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు చప్పరించేలా వేయించాలని అధికారులకు తెలిపారు. ఈ మందులు వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని, మధ్యాన్నం భోజనం చేసిన తరువాత పిల్లలు మాత్ర వేసుకునేలా అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఏదేని కారణం చేత ఆ రోజు తప్పిపోయిన పిల్లలకు ఫిబ్రవరి 19న మాప్ అప్ కార్యక్రమాన్ని నిర్వహించి మాత్రలు అందించాలని అన్నారు. అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో ఏ ఒక్కరి ని విడిచిపెట్టకుండా, ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుండి వచ్చిన వారికి సైతం ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు వేయించాలని,ఎట్టి పరిస్థితులలో ఇంటికి తీసుకెళ్లేందుకు అనుమతించకుండా చూడాలని,ఇందుకు ఉపాధ్యాయలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మాత్రలు వేసుకున్న తర్వాత పిల్లలకు తాగునీటిని, ప్రభుత్వం అందించే ఆల్బెండజోల్ మాత్రలు చాలా శ్రేష్ఠమైనవని, ఒక్క నులిపురుగు నివారణకె రేగాక ఎట్టి ఇన్ఫెక్షన్ లు రాకుండా ఈ మాత్ర పనిచేస్తుందని అన్నారు. అట్టి మాత్రలు వందశాతం పిల్లలు వేసుకునేలా ఫిబ్రవరి 12 న అందరు పిల్లలు పాఠశాలలు,కళాశాలలకు వచ్చేలా క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా పర్యటించి పర్యవేక్షణ చేయాలన్నారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు.ఇట్టి కార్యక్రమంపై గ్రామ,మునిసిపల్ స్థాయిలో ప్రచారం చేయాలన్నారు.పిల్లలు నులిపురుగుల బారిన పడకుండా ఉండేందుకు శుభ్రమైన నీటిని తాగడం, ఆహారంపై ఈగలు దోమలు ఆడకుండా సరైన ఆహారాన్ని తీసుకునేలా చేయడం, భోజనం చేసే ముందు,మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను శుభ్రంగా ఉపయోగించుకోవడం, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన లాంటివి చేయకుండా ఉండేలా ప్రజలలో,పిల్లలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రధానంగా జిల్లా సంక్షేమ అధికారి, విద్యాశాఖ అధికారి,ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలలు ,కళాశాలలకు నులిపురుగుల నివారణ దినోత్సవం పై సమాచారాన్ని పంపడమే కాకుండా మాత్రలు వేయించే విధంగా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల ఆసుపత్రి కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జిల్లా అధికారులు దయానంద్, షేక్ సలాం, మురళి కృష్ణ, సునీత, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, రాజేశ్వర్, శ్రీనివాస్ రావు, డాక్టర్ నరసింహం, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ, మహేష్ గౌడ్ ను కలిసిన జిల్లా నాయకులు




టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీలో ఉన్నత హోదాలు అందుకున్న మహమ్మద్ అలీ షబ్బీర్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, నిజామాబాద్ ఎమ్మెల్సీగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన నిజామాబాద్ నగరానికి చెందిన ఎస్ఎంఎస్ వాటర్ ప్లాంట్ ప్రోప్రైటర్ మహమ్మద్ సోహెల్ అహ్మద్ కలిశారు. ఈ సందర్భంగా సోహెల్ అహ్మద్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ ని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంతో తన తరపు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## షాదీ ముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే ధన్పాల్




టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

భోధన్ రోడ్ లీమ్ర గార్డెన్ లో ఏర్పాటు చేసిన షాదీ ముబారక్ చెక్కులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న షాదీ ముబారక్ పథకం పెళ్లి చేసిన ఆడబిడ్డ కుటుంబానికి భారం కాకుండా ఆర్థిక సహాయం కింద లక్ష నూటపదహారు రూపాయల విలువ గల చెక్కులను నగరంలో నూటయాభై ఎనిమిది మంది లబ్దిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం కూడా సాబ్ కా సాత్ సాబ్ కా వికాస్ అనే లక్ష్యం తో పని చేస్తుందని, ఇందూర్ అర్బన్ లో మైనారిటీల అభివృద్ధి, సమస్యల పరిష్కారం పై ప్రత్యేక ద్రుష్టి పెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ మేయర్, ఇద్రాస్ ఖాన్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, కార్పొరేటర్స్ మాస్టర్ శంకర్, వెల్డింగ్ నారాయణ, బైకన్ మధు, బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఖైజార్ చౌష్, నార్త్, సౌత్ మండలం ఎమ్మార్వో లు, ఆర్ ఐ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలి

### ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్ లో విద్యారంగం అభివృద్ధికి చొరవ చూపాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా




టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, దీనిపై ఆర్థిక మంత్రి విద్యారంగ అభివృద్ధికి చొరవ చూపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో విద్యారంగానికి అధిక బడ్జెట్ ను కేటాయించాలని పుస్తకాలతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ గత పాలకుల ప్రభుత్వంలో విద్యారంగం నిర్వీర్యం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలో నిర్వహించే బడ్జెట్ సమావేశాలలో కొఠారి కమిషన్ పేర్కొన్నట్టుగా రాష్ట్రాలలో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని నూతన ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. అదేవిధంగా బడ్జెట్ సమావేశాలకు ముందుగానే విద్యారంగం అభివృద్ధి కోసం స్పష్టమైన నివేదికను ప్రభుత్వం తయారు చేయాలని సూచించారు. దానితోపాటు ఈ సమావేశాల ముందుగానే విద్యాశాఖ మంత్రి పోర్ట్ ఫోలియో ను నియమించాలని ఆయన అన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్లను సకాలంలో విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలను నెలకొల్పి ఉన్నవాటిలో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్న కార్మికుల మిడ్ డే మీల్స్ బిల్లులను విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ బడ్జెట్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాచకొండ విగ్నేష్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పి. మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు దీపిక, నాయకులు సందీప్, గణేష్, సురేష్, బాబు రావ్ వరదరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు నాసిర్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసిన

### య లమంచిలి శ్రీనివాసరావు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

హైదరాబాద్ తాజ్ కృష్ణా హోటల్ లో రేపు ఎల్బి స్టేడియంలో జరగబోయే బూత్ లెవల్ మీటింగ్ పర్యవేక్షణ కి విచ్చేసిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు నాసీర్ హుస్సేన్ ఎంపీ ని బుధవారం మర్యాద పూర్వకముగా కలిసిన రాష్ట్ర మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు వారితో పాటు వర్ని పట్టణ అధ్యక్షులు మోయినుద్దిన్, గంగప్ప, దుర్కి సాయగౌడ్, నారాగౌడ్, సురేందర్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్లకు ఆన్లైన్ మొబైల్ అప్లికేషన్ పై అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ఐసిడిఎస్ బాన్సువాడ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో బుధవారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు ఆన్లైన్ మొబైల్ అప్లికేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం తీవ్రలోప పోషణ గల పిల్లల సంరక్షణ, పోషణస్థితి, వారికి అందించవలసిన పోషకాహారం మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ప్రభుత్వం తరపున ఉచితంగా అందించే ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కళావతి పోషణ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బాలాజీ,బ్లాక్ కోఆర్డినేటర్ ప్రసాద్ తో పాటు ఐసిడిఎస్ బాన్సువాడ ప్రాజెక్టు పరిధిలోని అన్ని మండలాలు సూపర్వైజర్లు,అంగన్వాడి టీచర్లు,సిబ్బంది,పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఖేలో ఇండియా ఫుట్బాల్ టోర్నీ

### పాల్గొంటున్న ఆరు గుర్తింపు పొందిన ఫుట్బాల్ క్లబ్బులు

### ముఖ్యఅతిథిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

గంగారెడ్డి ఇంటర్ స్కూల్ ఖేలో ఇండియా ఫుట్బాల్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. నిజామాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్, కేర్ ఫుట్బాల్ అకాడమీ, డాక్టర్ కవిత రెడ్డి ఫుట్బాల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల ఉమెన్స్ కాలేజ్ గ్రౌండ్ లో ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఏడుగురు జట్టు సభ్యులతో నిర్వహిస్తున్న ఈ సేవన్ ఏ సైడ్ టోర్నీలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన గుర్తింపు పొందిన ఫుట్బాల్ క్లబ్బులు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ముందుగా జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ జట్టు సభ్యులను పరిచయం చేసుకొని మ్యాచ్లను ప్రారంభించారు. ఈనెల 24 నుంచి 26 వరకు నిర్వహించే ఈ టోర్నీలో ప్రతిరోజు ఉదయం ఒకటి, మధ్యాహ్నం రెండు మ్యాచ్ ల చొప్పున లీగ్ పద్ధతిలో ఒక్కో రోజు మూడు మ్యాచ్లను ఆడించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి. ఫాల్గుణ, డీకే ఆర్ ఎఫ్ సి సెక్రెటరీ డాక్టర్ కవిత రెడ్డి, జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మీరు ఫరూక్ అలీ, కార్యదర్శి జావిద్, ఉమెన్స్ కాలేజ్ ట్రస్ట్ సెక్రటరీ జీ. వీ. కృపాకర్ రెడ్డి, ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, మహేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ భారతి, ఒలంపిక్ సంఘం బాధ్యుడు నరసయ్య, కేర్ ఫుట్బాల్ అకాడమీ అడ్వైజర్ అంద్యాల లింగయ్య, కేర్ ఫుట్బాల్ అకాడమీ కార్యదర్శి గొట్టిపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన కొరిపల్లి శ్రీనివాస్

టైమ్స్ అఫ్ వార్త – ఖమ్మం



దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హైదరాబాదు తాజ్ డెక్కన్ హోటల్లో జరిగిన మాదిగ ఇంటెలెక్చుర్స్ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి మాదిగ దళిత రత్న , తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ అభినందనలను తెలిపారు. అనంతరం మంత్రి దామోదర రాజనరసింహ కు మెమొరాండం ఇచ్చి రానున్న పార్లమెంటు ఎలక్షన్లో మాదిగలకి రెండు పార్లమెంటు సీట్లు, రెండు ఎమ్మెల్సీ సీట్లు ఇవ్వాలని జనాభా దామాషా ప్రకారం నామినేట్ పోస్ట్ ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారని కె.శ్రీనివాస్ చెప్పారు. మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

## పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనం పట్టివేత



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని బుధవారం ఎడపల్లి పోలీసులు పట్టుకున్నారు.ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామశివారులో టిఎస్ 08విసి4409 నంబర్ గల వాహనంలో బుధవారం సుమారు 25క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు.నిజామాబాద్ నుండి కుర్నాపల్లి మీదుగా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న విషయం ఎడపల్లి పోలీస్ లకు సమాచారం గుర్తు తెలియని వ్యక్తులు అందించడంతో ఎడపల్లి ఎస్సైవిక్రమ్ తమ సిబ్బందితో కలిసి అక్రమ రేషన్ బియ్యంను తర లిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు.బియ్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకొని,వాహన డ్రైవర్ ను ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వికసిథ్ భారత్ సంకల్పయాత్ర మహెూత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

వికసిత్ భారత్ సంకల్పయాత్ర మహెూత్సవం బుధవారం బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ, పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో,జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మండ్లు, సాయి కిరణ్, టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి లక్ష్మి నారాయణ , నాబార్డ్ అధికారి భార్గవ్ , మున్సిపల్ కమిషనర్ రమేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రియాంక, బ్యాంక్ నోడల్ ఆపీసర్ , ఉజ్జ్వల గ్యాస్ సిబ్బంది, హెల్త్ సిబ్బంది ఐకెపి సిబ్బంది తో పాటుగా బిజెపి నాయకులు ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి, శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గంగా రెడ్డి, బిజెపి నాయకు లు సాయి రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉప అధ్యక్షుడు రాజా సింగ్, బిజెపి సీనియర్ నాయకులు తృప్తి ప్రసాద్ గుప్తా , డాకాయ్యా, తదితరులు, పాల్గొన్నారు.

## బూతు లెవల్ అధికారులతో సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట్ తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారుల సమావేశం మంగళవారం తహసీల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తేదీ 25.01.2024 గురువారం రోజు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్బం గా ప్రతి పోలింగ్ స్టేషన్ నందు కార్యక్రమం జరపాలని, ప్రతి ఒక్కరు ఓటర్ల ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రతి ఒక్కరూ బి ఎల్ ఓ రిజిస్టర్ మైంటైన్ చేయాలని అందులో ఫామ్ -6, ఫేమ్ -7, ఫేమ్ -8 యొక్క వివరాలు తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని 18 సం.లోపు యువకులకు ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డి టి సంతోషి, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అడ్వైజర్ మహమ్మద్ అలీ షబీర్ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:
తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అడ్వైజర్ గా ఎన్నికైన మాజీ మంత్రివర్యులు మహమ్మద్ అలీ షబీర్ ని సన్మానించిన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు , ఆయన వెంట టిపిసిసి సభ్యులు, బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కాసుల బాలరాజు కామారెడ్డి జిల్లా మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ ఖాలిక్ ,డీసీసీ డెలిగేట్ కొట్టం మోనోహర్ , బాన్సువాడ మండల అధ్యక్షులు మంత్రి గణేష్ , సీనియర్ నాయకులు షేఖ్ అజీమ్ , షాహబ్ , కొట్టం గంగాధర్ , సతీష్ గౌడ్ , దర్జీ జీవన్ , నిజామాబాద్ జిల్లా యువజన ముదిరాజ్ అధ్యక్షులు కప్ప గణేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు

## మాజీ స్పీకర్ను పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసిన శబరిమలై

మహాపాదయాత్ర గురుస్వామి గురు వినయ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:
బాన్సువాడ లో మాజీ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి శాసనసభ్యులు ని కలిసి వారికి సువర్ణ భూమి శబరిమల మహా పాదయాత్ర బృందం తరఫున ప్రసాదాన్ని డైరీని అందించి, పూలమాల, జ్ఞాపిక, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. వారు మన మహాపాదయాత్ర విషయాలు అడిగి అన్ని తెలుసుకుని చాలా సంతోషం వ్యక్తం చేశారు అని శబరిమలై మహాపాదయాత్ర గురుస్వామి గురు వినయ్ కుమార్ పేర్కొన్నారు.

## ఇంటర్నేషనల్ కోకో క్రీడాకారుని సన్మానించి ఆర్థిక సాయం అందించిన

జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్....



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:
జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బి బి పాటిల్ హైదరాబాదులోని కార్యాలయంలో సావర్గం సర్పంచ్ కిషన్ పవర్ తనయుడు పవర్ హరీష్ , తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ ఖో ఖో క్రీడాలో దేశంలో, రాష్ట్రాలలో, ఆడి ఉత్తమ ప్రతిభ కనబరచి ఇంటర్నేషనల్ లెవల్లో నేపాల్ దేశంలో లో సెలెక్ట్ అవడం జరిగింది. సెలెక్ట్ అయినందుకు బి బి పాటిల్ హరీష్ ని సన్మానించడం జరిగింది. సన్మానిస్తూ మన దేశం తరఫున ఆడడానికి నేపాల్ దేశంలో వెళ్లడానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిషన్ పవర్, డోన్గావ్ సర్పంచ్ రాజు, మాధవ రావు దేశాయ్ జుక్కల్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్, కాట్రొత్ రవీందర్ నాయక్ పిట్లం ఏఎంసి డైరెక్టర్ , లంబాడీల ఐక్యవేదిక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, కోమటి చెరువు ,జిపి గ్రామ అధ్యక్షుడు కాట్రోత్ సవయి సింగ్, సవర్గాం ఉప సర్పంచ్ శంకర్, రమేష్, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లాలో కళాకారులకు కొదవలేదు

పార్థసారధి ఐపీఎస్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
జిల్లాలో కళాకారులకు కొదవ లేదని, అంతర్జాతీయ, జాతీయ స్థాయికి ఎదిగిన ఎంతో మంది కళాకారులు జిల్లాలో ఉన్నారని సి పార్థసారథి ఐపీఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గత శనివారం తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు టెలివిజన్ రచయిత సంఘం ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ఇప్ప చిరుతేజ్ కు ప్రముఖ సినీ దర్శకుడు వివన్ ఆదిత్య (మనసంతా నువ్వే ఫేమ్) చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చిరుతేజ్ మాట్లాడుతూ, సినిమాల్లో, యూట్యూబ్ లో నటించినందుకు గాను ప్రముఖ దర్శకుడు వివన్ ఆదిత్య చేతులమీదుగా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రశంస పత్రం అందుకోవడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. కళాకారులకు చప్పట్లు సైతం ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తాయని, ఎంతో మంది కళాకారుల మధ్యలో ప్రశంసా పత్రం అందుకోవడంతో నటనపై తనకు మరింత ఆసక్తి పెరగడంతో పాటు ఉత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు. దీనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షుడు నాగబాల డి సురేష్ కుమార్, స్థానిక కళాకారులు అంతడపుల నాగరాజ్, ఉప్పులేటి నరేష్, తెలుగు టెలివిజన్ ఫెడరేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసా.. ఆశీర్వదించండి..

జహీరాబాద్ ఎంపీ బి.బీ పాటిల్



టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్
జహీరాబాద్ పార్లమెంట్ , ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ%శీ%లొ ఎలాంటి అవినీతికి తావు లేకుండా నిధులు తెచ్చి అభివృద్ధి చేశానని రాబోయే ఎంపీ ఎలక్షన్లో బిఆర్ఎస్ కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని జహీరాబాద్ ఎంపీ బి.బీ పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను కలిసిన ప్రతి కార్యకర్తకు మేలు చేశానని పార్టీ అన్న కార్యకర్త అన్న వారి కష్టాల్లో పాలుపంచుకోవడం తన బాధ్యతని అన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ రామారెడ్డి మండలాల పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు కష్టకాలంలో కార్యకర్తలతో పాటు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు తన వంతు సాయం చేయడమే కాకుండా పారిశ్రామికవేత్తల నుంచి కూడా నిధులు తెచ్చి సమస్యలను పరిష్కరించానన్నారు కేసీఆర్ సూచించిన మార్గంలో ప్రయాణిస్తూ పేద ప్రజలకు మేలు చేయడం దేయంగా పనిచేశానన్నారు. ఇప్పటికే జహీరాబాద్ నియోజకవర్గంలోని ఐదు వేల కోట్ల రూపాయలతో నేషనల్ హైవే రోడ్లను నిర్మించడం జరిగిందని ఆయన వివరించారు. అంతేకాకుండా ప్రధానమంత్రి సడక్ యోజన కింద 78 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు ఆయన వివరించారు. 1200 కోట్లతో బోధన్ బీదర్ రైల్వే లైన్ మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా కరోనా సమయంలో జహీరాబాద్ నియోజకవర్గం లోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో ఇమ్యూనిటీ పవర్ పెంచడానికి 20 లక్షలతో టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిధులే కాకుండా తన సొంత నిధులు పారిశ్రామికవేత్తల సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని కొంత ప్రచారం చేసుకోవడంలో వెనుకబడ్డామన్నారు. తన కార్యాలయానికి వచ్చిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అయితేనే ప్రజలైతే నేమి వారికి మేలు చేశానే తప్ప ఏనాడు దూరం చేసుకోలేదన్నారు. ప్రజలు వాస్తవాలు గుర్తుంచుకొని మూడోసారి ఎంపీగా తనకు అవకాశం ఇవ్వాలని అందుకు కార్యకర్తలు కష్టపడాలన్నారు. ఏ ఇబ్బంది ఉన్న తన సమాచారం ఇస్తే తప్పకుండా పరిష్కారాన్ని కృషి చేస్తానని తనతో కాకపోతే పార్టీ పెద్దలతో మాట్లాడి తగు న్యాయం చేస్తానన్నారు. కార్యకర్తలను ఏనాడు దూరం చేసుకోలేదని ఎవరు అపోపడవద్దని తనను స్వయంగా కలిస్తే వారి ఇబ్బందులు ఉంటే అందులో పాలుపంచు కుంటానన్నారు. సదాశివనగర్ మండలంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి పద్మ వాడి చౌరస్తాలో బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేశానన్నారు. అలాగే తన ఎంపీ నిధుల నుంచి అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు ఐమాక్స్ లైట్లు ఏర్పడడానికి కృషి చేశానన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద 30 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం జరిగిందన్నారు. వికలాంగుల కోసం బ్యాటరీ సైకిల్ ఇప్పించడం జరిగింది అని వివరించారు. సభ అధ్యక్షత వహించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు సమన్వయంతో ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపించాలన్నారు నాయకులు ఇప్పటికైనా సమన్వయంతో ఉండి పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్ అని అలాంటి వ్యక్తిని ఎన్నికల్లో ఓడించిన ప్రజలు ఇప్పుడు ఆలోచనలు పడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేశారన్నారు. వారిచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడానికి కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివ్ నగర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి, ఎంపీపీ గైని అనసూయ, జెడ్పిటిసి కమిలి నరసింహులు సదాశివనగర్ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులగం సాయి రెడ్డి, వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మైనుద్దీన్, సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు, గడిల భాస్కర్, మండల కో ఆప్షన్ నెంబర్ అల్తాఫ్, ఎంపీపీ దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, భూమ్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీను నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## తెలంగాణ భవన కార్మిక శాఖలో నమోదు అయిన పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



బుధవారం రోజున తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఏపీపీసీ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ లో నమోదు అయిన కార్మికుల పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్ మరియు రెస్యూమ్ ప్రిపరేషన్ పై మహబూబాబాద్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఓ. రమేష్ మరియు కాలేజి ప్రిన్సిపాల్ డి. రాజు హాజరైనారు.. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ అధికారి మాట్లాడుతూ యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రొడక్టివిటీ కౌన్సిల్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో 41 రకాల కంప్యూటర్ కోర్స్ లను యాప్ ద్వారా ఆన్లైన్ లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశలు కల్పిస్తుందన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ ఏపీపీసీ(ఆంధ్రప్రదేశ్ ప్రొడక్విటీ కౌన్సిల్) మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ శిక్షణ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశలు మెరుగుపరుచుకోవాలన్నారు. అనంతరం 180 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీ ప్రోజెక్ట్ ఇన్చార్జి డి.ప్రకాష్, ప్రోజెక్ట్ లీడ్స్ దాసరి రాజేంద్ర, మండవ వంశీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సమస్యలపై టీజిపిఏ పోరాటం

టీజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
రాష్ట్రంలోని గురుకులాల భద్రత గురుకులలో చదివి విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యత అని, గురుకులాల భద్రతతో పాటు సామాజిక సమస్యలపై తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) పోరాటం చేస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు. బుధవారం పట్టణంలోని మంజునాథ గార్డెన్ లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురుకులాలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు కల్పనతో పాటు గురుకులాలకు నూతన భవన నిర్మాణాల కోసం అసోసియేషన్ కృషి చేస్తు వస్తుందని తెలిపారు. అసోసియేషన్ ను బలోపేతం చేస్తూ, గురుకులాలో చదువుకునే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి, సామాజిక సమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వం, గురుకులాల అధికారులతో అనుసంధానంతో టిజిపిఏ ముందుకు సాగుతూ పనిచేస్తుందని వివరించారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల ఇంచార్జ్ ఉప్పులేటి నరేష్ అధ్యక్షతన జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షునిగా గరిసే రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బియ్యాల ఉపేందర్, ఉపాధ్యక్షులుగా కొండ సతీష్, బొల్లం పవన్ కుమార్, కోశాధికారిగా సాగే పోచయ్య, సంయుక్త కార్యదర్శులుగా గడ్డి శంకర్, శంకరీ జ్యోతి, దుర్గం లావణ్య, రామగిరి స్వామి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అయిల్ల లక్ష్మణ్, సానగొండ సంపత్, మినుముల జనార్ధన్ లు ఎన్నికైయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ అభినందిస్తూ, వారికి నియామక పత్రాలు అందజేసి, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల తల్లిదండ్రులతో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ దార మధు, రాష్ట్ర మహిళా కో కన్వీనర్ ఉప్పులేటి గోపిక నరేష్, రాష్ట్ర సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్ డిఎస్ నందం, సెక్యూరిటీ ఫోర్స్ సభ్యులు ఎల్కపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు రుణమాఫీ చేయాలని ఎంపీపీ సమావేశంలో తీర్మానం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:
రాష్ట్రంలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామన రైతులకు సకాలంలో రైతుబంధు అందించాలని బుధవారం బాన్సువాడ మండల సర్వసభ్య సమావేశంలో బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై ఎంపీపీ దొడ్ల నీరజ వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు తమ శాఖలో జరుగుతున్న ప్రగతి నివేదికను నివేదించడంలో అలసత్వం వహిస్తున్నారని ఆమె అసహన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారిని సంతోషిని మాట్లాడుతూ రైతులు తమ పంటలను ఉద్యానవన పంటల వైపు ముగ్గు చూపి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం పలు రకాల సబ్సిడీలను అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మండల పరిషత్ సమావేశానికి ఎంపీపీ దొడ్ల నీరజ వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించగా మండలంలోని పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు హాజరై తమ తమ సమస్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్స్వాడ మండల వైస్ ఎంపీపీ హరి సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి తోపాటు ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట
ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి బావయ్య అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రాజంపేటలోని కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్షను రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని,అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని అన్నారు. ఆడపిల్లలను అకృత్యాలు,దాడుల నుండి రక్షించడం,చదివించడం వలన సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఏది మంచి స్పర్శ, చెడు స్పర్శో తెలిసి ఉండాలని,సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని,అట్టి విషయాన్ని ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు, స్నేహితులకు, టోల్ ఫ్రీ నెంబరు తెలపాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిల చేత సమాజంలో బాలికలపై అకృత్యాలను ఏ విధంగా ఎదుర్కోవాలో వారి మాటల్లోనే చెప్పించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో వివిధ రంగాల్లో రాణించిన పలు వురిని వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చే శారు. ఈ కార్యక్రమంలో సీ డబ్ల్యూసి చైర్మన్ సత్యనారాయణ సభ్యురాలు స్వర్ణలత కామారెడ్డి దో మ కొండ సిడిపిఓ లు శ్రీలత రోచిస్మ డిసిపిఓ స్రవంతి కళాశాల ప్రిన్సిపల్ సర్పంచ్ బాలికలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
25-01-2024


## విద్యతోనే విలువలు పెరుగుతాయి.



టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సమాజంలో గౌరవం పొందాలన్న, వ్యక్తిత్వ వికాసం వికసించాలన్న విద్యతోటే సాధ్యమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ తెలిపారు.బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ప్రపంచ బాలికల దినోత్సవం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాల శాతాన్ని పెంపొందించుటకై జిల్లావ్యాప్త ప్రేరణ కార్యక్రమాన్ని, సంబంధిత కరపత్రాలు పోస్టర్లు బ్యానర్లు ఆవిష్కరించి ప్రారంభించారు.జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. చిన్నారులు చేసిన నృత్యం ఆకట్టుకుంది.తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు ఆలపించిన గీతాలు విద్యార్థులను ఆలోచింపచేసాయి.అనంతరం సభను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యనభ్యసించడం ద్వారానే వ్యక్తిత్వం వికసిస్తుందని, ఉన్నతంగా రాణించగలుగుతారన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నానాటికి పెరుగుతున్న దశలో విద్యార్థులు కూడా సాంకేతిక విద్యలో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు ఈ పోటీ ప్రపంచంలో విద్యతోనే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఆత్మవిశ్వాసం తో ముందడుగు వేయాలని, క్రమశిక్షణ పట్టుదల తోడైతే విజయం సాధించగలమన్న ఆత్మ ధైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.బాల్య వివాహాలు కూడా అంతరించిపోతాయని మహిళలందరూ వ్యక్తిత్వ వికాసంతో విలసిల్లుతూ సమాజంలో వెలుగొందుతారన్నారు.ఒక మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం అంతా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని గ్రహించాలన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అశోక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించే ఉచిత ప్రేరణ సదస్సులలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట్ సంఘం సహకారంతో నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమాదేవి డిప్యూటీ సీఈఓ నర్మద, సిడిపిఓ శిరీష సఖి సెంటర్ నిర్వాహకురాలు శ్రావణి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ దేవిడ్.వి.ఏలియా,జి సి డి ఓ విజయ్ కుమారి, డిఎంహెచ్వో డాక్టర్ అంబరీష తదితరులు విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు తదితరులు పాల్గొంటున్నారు.

## అసంపూర్తి అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులపూర్తికి నిధుల మంజూరు

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు సింగన్నగూడెం చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం 2017 శంకుస్థాపన చేసి ఏడు సంవత్సరాలు గడిచాయి. అయినప్పటికీ నిధుల లేమితో అసంపూర్తి నిర్మాణంగా మిగిలిపోయిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వాపోయారు. దళిత సంఘాల అభ్యర్థన మేరకు అసంపూర్తి అంబేద్కర్ భవన నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అంబేద్కర్ భవన నిర్మాణ పనులు పరిశీలించారు. సంబంధిత అధికారులు,దళిత సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో భువనగిరి పార్లమెంట్ నిధుల నుండి 60 లక్షల రూపాయలు, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి 40 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అసంపూర్తి అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నిర్మాణంపై ప్రత్యేక చొరవ చూపించి యుద్ధ ప్రతిపాదికన భవన నిర్మాణ పనులు 14 ఏప్రిల్ నాటికి అంబేద్కర్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి15 రోజులకు ఒక్కసారి అంబేద్కర్ భవన నిర్మాణ పనుల పురో గతిపై సమీక్షా సమావేశం నిర్వహిస్తానని ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టుతానని ఎమ్మెల్యే వివరించారు. ఈకార్య క్రమంలో కొల్లూరి రాజు, గోపే బాబు, దర్గాయి హరి ప్రసాద్, దేవేం దర్, భూషపాక మల్లేష్, కారుపాట్టి రాజు, వడ్చర్ల శరత్, ఈశ్వర్ బాబు, నరేందర్ ప్రభాకర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ విబిఐటి కాలేజీలో ఆల్ ఇండియా బేస్ బాల్ పురుషుల సెలక్షన్ టీమ్ ట్రయల్స్

### ఎంపికైన క్రీడాకారులు అస్సాం రాయల్ గ్లోబల్ యూనివర్సిటీ లో జరిగే ఛాంపియన్ షిప్ లో పాల్గొన వచ్చు.. ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



జెఎన్టియూ హెచ్ ఆధ్వర్యంలో వీబిఐటి కాలేజీ ఘట్కేసర్ లో ఆల్ ఇండియా బేస్ బాల్ సెలక్షన్స్ ను యూనివర్సిటీ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు అస్సాం రాయల్ గ్లోబల్ యూనివర్సిటీ లో జరిగే ఛాంపియన్ షిప్ లో పాల్గొన వచ్చునని యూనివర్సిటీ ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ తెలిపారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ కట్టా నరసింహ రెడ్డి ప్రోత్సహం, సహాయ సహకారాలతో క్రీడాకారులకు మంచి శిక్షణ తో పాటు వసతి, సదుపాయాలు అందించటంలో వారి కృషి మరువలేనిది. అని ఈ సందర్భంగా ఫీజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ తెలియజేసారు.. ఈ బేస్ బాల్ ట్రాయల్స్ పోటీలో వివిధ అనుబంధ కళాశాల ల నుండి సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ బేస్ బాల్ క్రీడాపోటీ ట్రాయల్స్, ఫిబ్రవరి 14 నుండి 18 వ తారీకు వరకు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలొ వీబిఐటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వి. ఎస్ శ్రీనివాస్ పిజీకల్ డైరెక్టర్ డాక్టర్ ఏం. శ్రీనివాస్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు..

## 26న అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుపై రౌండ్ టేబుల్ సమావేశం

### అన్ని పార్టీలు హాజరుకావాలని జాగృతి ఆధ్వర్యంలో ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త – ఆనిజామాబాద్ సిటీ

రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలన్న అంశంపై ఈ నెల 26న భారత్ జాగృతి ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని ఖాజా మాన్షన్ లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి రావాల్సిందిగా ఆయా రాజకీయ పార్టీలను జాగృతి నాయకులు ఆహ్వానించారు. భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ తో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులను జాగృతి నేతలు ఆహ్వానాన్ని అందించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రొఫెసర్లు పాల్గొననున్నారన్నారు.

## గొందళి సమాజ్ సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన వకులాభరణం కృష్ణ మోహన్..

### గొందళి సమాజ్ సంఘం సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా.. వకులాభరణం కృష్ణ మోహన్..



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

గొందళి సమాజ్ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను గొండళి సమాజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఏక్ నాథ్ దున్గే తో కలిసి ఆవిష్కరించిన బీసీ కమిషన్ చైర్మన్ వకులా భరణం కృష్ణమోహన్, ఈ సందర్భంగా వకులాభరణం కృష్ణ మోహన్ మాట్లాడుతూ గొందళి సమాజ్ సంఘం సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ కమిషన్ రాష్ట్ర సభ్యులు శుభప్రద్ పటేల్,గొందళి సమాజ్ సంఘం సభ్యులు పి. సంజయ్,జి.దత్తు రావు, కె.రాజు,జి.అనిల్, జి.అంబదాస్,ఎన్.దత్తాత్రేయ, టి.గురు తదితరులు పాల్గొన్నారు...

## జక్కిడి శివ చరణ్ రెడ్డిని అభినందించిన దీప దాస్ మున్షి

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:



అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ తరుపున కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల హామీలను డోర్ టు డోర్ ప్రచారం చేసి రాష్ట్రంలో 14 వేల ఐదు వందల అత్యధిక సభ్యత్వాలను నమోదు చేసి మొదటి స్థానం లో నిలిచిన సందర్భంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కిడి శివ చరణ్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షీ, రాజ్యసభ ఎం.పీ సి.డబ్ల్యూ.సి మెంబర్ సయ్యద్ నజీర్ హుస్సేన్,టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, సీనియర్ నాయకులు జగ్గా రెడ్డి, మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి గాంధీ భవన్ లో సన్మానించి జక్కిడి శివ చరణ్ రెడ్డినీ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ బీడీ కంపెనీ ముందు బీడీ కార్మికుల ధర్నా




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజరాజేంద్ర చౌరస్తా వద్దగల శివాజీ బీడీ కంపెనీ ముందు 400 మంది బీడీ కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. రాజేశ్వర్, ఎం. వెంకన్న మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం నాసిరకం తునికాకు, తంబాకు కార్మికులకు ఇస్తూ, నెలకు కేవలం 9 రోజులు మాత్రమే పని కల్పిస్తుందని ఆరోపించారు. అవసరం మేరకు నాణ్యమైన తునికాకు, తంబాకు అందివ్వాలని పని దినాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆందోళనకు దిగివచ్చిన కంపెనీ మేనేజర్ వచ్చే నెల నుంచి పనిదినాలు పెంచుతామని, మంచి తునికాకు, తంబాకు ఇస్తామని, వేజ్ స్లిప్పులు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తెన్న, ఎం. సుధాకర్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి. మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డి. కిషన్ యూనియన్ జిల్లా నాయకులు డి. సాయరెడ్డి, బి.మురళి, నాయకులు లలిత, చిన్నమల్లవ్వ, భారతి, జమున, బుచ్చమ్మ, వినోద, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి జీహెచ్ ఏం సి జోనల్ కమిషనర్



### అభిలాష్ అభినవ్ ని కలసిన జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్పల్లి జీహెచ్ ఏం సి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ ని కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , ఎం నాగేంద్ర , కె లక్ష్మణరావు , పండుగ సూర్య, రతన్, వేముల మహేష్, పసుపులేటి ప్రసాద్ , సుబ్బు,శ్రీనివాసరావు,మధు, వీర మహిళలు ముంతాజ్, రాధిక, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాహనాల తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు వనస్థలిపురం ఏసిపి ఎస్.భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఓ ఆర్ ఆర్ టోల్ గేట్ పెద్ద అంబర్పేట్ వద్ద మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వాహనాల తనిఖీలు చేపట్టడం జరిగిందని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ సీఐ మన్మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. తనిఖీల్లో భాగంగా 425 ఫోర్ వీలర్స్,18 ట్రాలీ ఆటోలు,9 లారీల తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. వాహనాల తనిఖీల్లో క్రైమ్ డిసిపి అరవింద్, ఏ.డి.సి.పి ఎల్బీనగర్ జోన్ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసిపి భీమ్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
25-01-2024


## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన ఆటో యూనియన్ నాయకులు

**ముఖ్యాతిథులుగా సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ అధ్యక్ష,కార్యదర్శి హరినాథ్,శ్రీనివాస్..**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



ఏఐటీయూసీ అనుబంధ క్రాంతి ఆటో యూనియన్ ఐడీపీఎల్ నుండి గండిమైసమ్మ చౌరస్తా కు నడిపే ఆటో డ్రైవర్లు కొత్తగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శి రాజకుమార్,ఎల్లస్వామి ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ అధ్యక్ష,కార్యదర్శి హరినాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ డ్రైవర్లు కచ్చితంగా లైసెన్స్ కలిగిఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో పైలటింగ్ ఉండకూడదని దాని వల్ల అమాయకులు గత రెండు రోజుల్లో ఇద్దరు మరణించారని కావున నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే ప్రయాణికులతో మంచిగా స్నేహ భావం తో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య , ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్ ,సీనియర్ నాయకులు కేశవులు,ఆటో యూనియన్ నాయకులు జహంగీర్, కుమార్,గోపి,శ్రీనివాస్,పూర్ణ చందర్,బాలచందర్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారసులు ప్రభుత్వ ఉద్యోగస్తులు

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు ప్రజల సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వ ఉద్యోగస్తులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాంటివారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ ఉద్యోగ సంఘాలు నిర్వహించిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం,తో పాటు డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమానికి శాసనసభ్యులు కోపం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథి గా, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే విశిష్ట అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారిద్దరిని పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉద్యోగులు వారధి లాంటి వాళ్ళని, ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు అందరం కలిసి ప్రభుత్వ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు చేరే విధంగా కృషి చేసే వారధి లాంటివారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అందరం సమన్వయ సహకారంతో ఏ పనైనా విజయవంతంగా చేయగలుగుతామని, అధికారులు, ఉద్యోగులు గత శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారని, అదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంటు ఎలక్షన్లను కూడా దిగ్విజయంగా నిర్వహిద్దామన్నారు. ఉద్యోగ సంఘాల డైరీలు, బ్రోచర్లు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి, కోశాధికారి సురేష్, కలెక్టరేట్ సూపర్డెంట్ జగన్, ట్రెసా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేశ్యా నాయక్, జిల్లా నాన్ గెజిటెడ్ సంఘం అధ్యక్షులు భగత్, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కే.శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఎండి ఖదీర్, శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శైలజ, నల్లగొండ జిల్లా నాన్ గెజిటెడ్ సంఘం సెక్రటరీ కే.కిరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు చేపట్టిన పర్వతగిరి పోలీసులు

టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా ప్రతినిధి:



పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో ఎస్సై వీరభద్రరావు అధ్వర్యంలో బుదవారం పర్వతగిరి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు, వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్సై వీరభద్రరావు మాట్లాడుతూ వాహనదారులు లైసెన్స్ లేకుండా, సరియైన వాహన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారిపై జరిమానాలు విధించి, ప్రతి ఒక్కరూ బయటకు వచ్చినప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, తల్లితండ్రులు మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ నరేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

మండల పరిధిలోని 44 జాతీయ రహదారి పైన టోల్ ప్లాజా వద్ద పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి పేపర్లు సరిగా లేని వారికి జరిమానాలు విధించారు. రోడ్డు నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్సై సాయి కుమార్ సూచించారు. బైక్ పై వెళ్లేవారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు. పెండింగ్ చాలాన్లు ఉంటే చెల్లించాలని సూచించారు.

# వివోఏలు మార్పుకు శ్రీకారం చుట్టాలి

**వర్ధన్నపేటను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి**

**విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**

**డిఆర్డిఎ జిల్లా అదనపు అధికారి గొట్టే శ్రీనివాస్**

టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా ప్రతినిధి:



మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలతో సుస్థిర జీవనోపాదులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది మార్పుకు శ్రీకారం చుట్టేలా గ్రామ సంఘాల సహాయకులు కృషి చేయాలని డిఆర్డిఎ–సెర్ప్ జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కొట్టే శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్యాలయంలో సెర్ప్ క్షేత్రస్థాయి సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెర్ప్ కార్యక్రమాలతో స్వయం సహాయక సంఘాల సభ్యులను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్ది వర్ధన్నపేట మండలం దేశంలోనే ప్రథమ స్థానం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వివోఏలు నిర్దేశించిన లక్ష్యాలను గడువులో పూర్తి చేయాలని, విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు మునిగాల దయాకర్, అనిత, ఏపిఎంలు వీర్ల వేణు, పులుసు అశోక్, సీసీలు గోలి కొమరయ్య, స్వామి, రమేష్, ఆర్ఎం సైదిరెడ్డి, అనిల్, రవీంద్ర, మండల సమైక్య అసిస్టెంట్ రేవతి, వివిధ గ్రామాల వివోఏలు తక్కలపల్లి పద్మావతి, ఆకుల స్రవంతి, రమ్య, రమ, శోభ, బిర్రు దయాకర్, కొండేటి సుమన్, రోజా, సుభద్ర, లెక్కల జ్యోతి, సుజాత, మంజుల, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే టీఎన్జీవోస్ ధ్యేయం





టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ నగరంలోని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం ఎన్నికల అధికారిగా నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవోస్ వరంగల్ సిటీ యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని అన్ని కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు టీఎన్జీవోస్ సభ్యత్వం పొందాలని, తద్వారా టీఎన్జీవోస్ సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగుల అపరిస్కృత సమస్యలను వెంటనే పరిష్కరించి, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వరంగల్ సిటీ యూనిట్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమానాయక్, ఉపాధ్యక్షులు వంశీ, గద్దల రాజు, సంయుక్త కార్యదర్శి దుర్గారావు, పాలకుర్తి మధు, ఇంద్రసేనారెడ్డి, చల్లా శ్రీ జ్యోతి, రమాదేవి, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, రవీందర్, నాగేశ్వరరావు నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రమీలావతి, తిరుమల, రాజేశ్వరి, జిల్లా నాయకులు శంకేసి రాజేష్, శ్రీకాంత్, భాను, నగరంలోని అన్ని ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం



క్రీడలు స్నేహభావన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ అన్నారు. నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించి జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. ఆటలో గెలుపోఓటములను సమానంగా స్వీకరించి స్నేహభావంతో మెలగాలన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ వాలీబాల్ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు షిల్డ్ మరియు నగదు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న పేరాల సోమయ్య తాడోజు శ్రీకాంత్ రాజ్ టెక్నో డిడ్ ఐటీ సర్వీస్ చైర్మన్ వంగూరి దామోదర్ సర్పంచ్ పేరాల సరిత యాదగిరి తోడుసు లింగయ్య గంగి బిక్షం గంగి అవిలయ్య పేరాల యాదగిరి సుధాకర్ బొట్టు సురేష్ యల బాబు సందీప్ గణేష్ ఎల్లయ్య నాగార్జున మహేష్ కిరణ్ అనిల్ నరేష్ రాజేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



6గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తెలిపారు. మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ కి శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఓ బి సి అధ్యక్షుడు తిరుమల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి గౌడ్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 3న ఛలో ఢిల్లీ : పిడిఎస్‌యు




టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం

మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం – 2020 ఉపసంహరించుకోవలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో జరిగే మహాధర్నాని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ అన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ...అడ్డు అదుపు లేని విద్య వ్యాపారీకరణ, విద్యా ప్రైవేటీకరణ, విద్యా కార్పోరేటికరణని అమలు చేయడం మోడీ ప్రభుత్వం చేస్తున్నదన్నారు. ఇందులోభాగంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లు, స్టైఫండ్లు ఆపివేశారని. ఎయిడెడ్ కాలేజీలకు, పాఠశాలకు ప్రభుత్వ నిధులను ఆపివేశారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు మెజారిటీ మత ఉన్మాద విద్యాసంస్థలకు 'ప్రభుత్వ–దాతృత్వ– భాగస్వామ్యం' పేరుతో ప్రభుత్వ నిధులను కేటాయించడం జరుగుతున్న దని, విద్యా రంగంలో వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం పనిచేయడం చేస్తుదన్నారు. చరిత్రను, సామాజిక శాస్త్రాలను వక్రీకరించడం, ప్రకృతి శాస్త్రాలలో శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే పాఠాలను తొలగించడం జరుగుతున్నదని .అలాగే పరిపాలన యంత్రాంగం ద్వారా కుల,మత, వర్గ ఆధిపత్యాల భావజాలాన్ని, అలాగే భాష లింగ ఆధిపత్యాలను ప్రవేశపెట్టి భారత దేశంలోని వైవిధ్య భరితమైన, భిన్నమైన తాత్విక, మతవిశ్వాసాలను అంతం చేసి ఏకశిలా సదృశ్యమైన హిందుత్వ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం చేస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో అమలు జరుగుతున్న ఈ ఫాసిస్ట్ దాడులకు అడ్డుకట్టలు వేయడానికి ఫిబ్రవరి 1నుండి 3 వ తారీకు న్యూ ఢిల్లీలో అఖిల భారత నిరసన ర్యాలీ జరగబోతున్నదని,3న జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో మహాధర్నా ఉంటుందని ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,అధ్యాపకులు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, రహీం, అర్ సంపత్, డి.శివ, కే బాను,బీ శివ సంతోష్, చరణ్, వేణు,తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే టాక్టర్స్ బైక్ ర్యాలీ జయప్రదం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం



జనవరి 26న రైతు సంఘాల ట్రాక్టర్స్ బైక్ ర్యాలీలను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల రైతు సంఘం ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు.రైతు సంఘం రాష్ట నాయకులు మూరగుండ్ల లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ మోడీ 2014లో రైతు సంఘాలకు ఇచ్చిన హామీలు మద్దతు భద్రత కరెంటు సవరణ బిల్లు ఉపసంహరణ రైతుల అప్పుల రద్దు ఏవి కూడా అమలు కాలేదన్నారు.మూడు నల్ల చట్టాలు వ్యతిరేకంగా 13 నెలలు కొనసాగిన రైతుల సమరశీల ఉద్యమ ఫలితంగా మూడు చట్టాలను ఉపసంహరించుకున్నట్లుగా మిగతా వాటిని రాతపూర్వకంగా హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచిందని రెండు సంవత్సరాల క్రితం ఢిల్లీలో 26న జరిగిన ట్రాక్టర్ల ర్యాలీ ఉద్యమంలో దేశవ్యాప్తంగా రైతాంగం పాల్గొన్నారు అదేవిధంగా 26న జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాలలో కార్యక్రమాలు నిర్వహించాలని స్కమ్ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమాలలో రైతులు రైతు కూలీలు మేధావులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో రైతు సంగం జిల్లా నాయకులు వజ్జే శ్రీను బొడ్డు శంకర్ శిగ వెంకన్న నర్సయ్య యాదగిరి విజయలు పాల్గొన్నారు.

## ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)..

అయిపోయింది కేసీఆర్, టీఆర్ఎస్ పని.. తెలంగాణ రాష్ట్రం ఇక రాదు అనే పరిస్థితుల్లో మరోసారి అక్కున చేర్చుకొని గుండెల్లో పెట్టుకొని 2009 నవంబర్ 29న అల్గునూర్‌లో అగ్గి అంటించింది ఇదే కరీంనగర్ గడ్డ అనేమాట మీ అందరికీ గుర్తు చేస్తున్నాను. కరీంనగర్ నిరాహార దీక్షలో అల్గునూర్‌లో ఆయన అరెస్టు కాగానే తెలంగాణ అంతా అగ్గి అంటుకున్న విషయం మీ అందరికీ తెలుసు. మొన్న జరిగిన ఎన్నిక డిసెంబర్ 3న వచ్చిన ఫలితం.. హతాశయులయ్యే పరిస్థితి కాదు. ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునేంత బాధాకరమైన ఫలితం కాదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా భావోద్వేగంతో ఉంటరు.